MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

సంపుటి : 23 సంచిక: 8 రంగారెడ్డి ఏప్రిల్ 2025 పేజీలు : 36 వెల : రూ. 10/-

## పేదరిక నిర్మూలనకు 'పి4' నామ 'చంద్ర' మహా యజ్ఞం!






ఉగాదినాడు ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, ప్రజల భాగస్వామ్యంతో పి4 పేరిట ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలన బృహత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్. ముఖ్యమంత్రితో మేఘా ఇంజనీరింగ్ సంస్థ అధినేత శ్రీ కృష్ణారెడ్డి

## మన పంట ... మన వంట ... మన ఆరోగ్యం !




అనంతపురంలో 'సుస్థిర వ్యవసాయ వేదిక' కార్యక్రమంలో వేదికపై జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న గారు, అభివృద్ధిరంగ హేమాహేమీలు .. ప్రసంగిస్తున్న ఏపిమాస్ సి ఇ ఓ, ఎం డి శ్రీ సి ఎస్ రెడ్డి



వాటర్ ఆర్గ్ సి ఇ ఓ గ్యారీ వైట్‌తో ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి



ఏపిమాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కార్వాన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ఎఫ్ పి ఓ సమాఖ్యల ఏర్పాటు సంకల్పం సరిగమలు !



ఏపిమాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి రంగ నిపుణుల చర్చోపచర్చలు ... ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ఎం ఎస్ శ్రీరామ్

నాబార్డ్ సౌజన్యంతో ....

NABARD

31-03-2025 17:58:18

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్.పి.ఓ)

సహకారమే పునాదిగా సంఘాల బలోపేతం
సేవలే ఆధారంగా ప్రగతి దిశలో రైతుల పయనం

## చేపట్టే పనులు




NABARD

# మహిళా సాధికారత

సంపుటి 23 సంచిక 8




**సంపాదకీయం**

## అవకాశాలు !

'కృషితో నాస్తి దుర్భిక్షం' అంటారు కదా! అంటే, కష్టపడి పనిచేస్తే సాధించలేనిదంటూ ఏమీ వుండదన్నమాట. అయితే, కేవలం కష్టమే సరిపోదు. ఆలోచన, తెలివి, ఒడుపు, సులువు, ప్రణాళిక కూడా తోడైతే ఆ కృషి సఫలీకృతమవుతుంది. సరే, కొంత అదృష్టమో, దైవబలమో అని అనుకున్నా, 'షడ్భిర్ మనుష్య యత్నాని, సప్తమం దైవచింతనం'అంటారు. అంటే, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుగా ఆరు వంతులు మనం ప్రయత్నించిన తర్వాతనే దైవ కృపకోసం ఎదురుచూడాలి. అంతేకాని 'గాలిలో దీపం పెట్టి, దేవుడా నీవే దిక్కు' అంటే ఎలా? సింహాన్ని మృగరాజు అంటారు. అది అడవికి రాజన్నమాట. కాని, ఎంత రాజైనా, అది నోరుతెరుచుకుని కూచుంటే, జంతువులేవీ నేరుగా వచ్చి దాని నోట్లో దుముకవు. సింహమైనా, మృగరాజే అయినా అదీ ఆహారంకోసం, పరుగులు పెట్టవలసిందే, వేటాడవలసిందే! ఎవరి విషయమైనా అంతే. కష్టపడ్డాం, పలితం రాలేదు, కాడి పారేస్తామనడం సరికాదు. ఆ కష్టం సరైన దిశలో సాగాలి. అవకాశాలను వినియోగించుకోగలగాలి. సాధించాలన్న తపన,పట్టుదల వుంటే అవకాశాలు రావడం కాదు, వాటిని మనమే రప్పించుకోవచ్చు. రప్పించుకోవడం, సృష్టించుకోవడం సంగతి ఎలా వున్నా, ఎదురుగా అందుబాటులో వున్న అవకాశాలనైనా గుర్తించగలిగే నేర్పు వుండడం అత్యవసరం. మన ఎఫ్ పి ఓల విషయమే తీసుకుంటే, అవకాశాలు అపారంగా వుంటాయి. పంట మార్పిడి ఎంత ముఖ్యమో, ఆలోచనలలో మార్పు కూడా అంతే ముఖ్యం. మన నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, వనరులు పరిమితమైనవే అయినప్పటికి, ఆ పరిమితులలోనే అపరిమితమైన ఆలోచనలు చేయవచ్చు. కొత్తకొత్త ప్రయోగాలు చేయవచ్చు. మన రైతులు ఎన్నో అవగాహన పర్యటనలు జరిపి, అనేక కొత్త విషయాలను తెలుసుకుంటుంటారు. కేవలం తెలుసుకోవడంతో సంతృప్తిపడకుండా, వారి విజయ గాథలను, ఆపజయ బాధలను పాఠాలుగా మార్చుకుని ఆలోచనలకు పదునుపెట్టగలిగితే, ఎన్నో అనువైన మార్గాలు కనిపిస్తాయి. ఇప్పటి వ్యవసాయ రంగాన్ని చూస్తే, నిన్న మొన్నటివరకు మనకు పెద్దగా పరిచయంలేని అనేక కాయగూరలు, పండ్లు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. కొనుగోలుదారుల ఆదరణ పొందగలుగుతున్నాయి. మరో వైపు పాలీహౌస్ వ్యవసాయం కొత్త పంటల రకాలతో పాటు, సాధారణ కాయగూరలకు, పండ్లకు కూడా మెరుగులుదిద్ది, వినియోగదారులకు నోరూరేలా చేసి, లాభాల ఫలాలను అందిస్తున్నాయి. రాజస్థాన్‌లో నీటికరవును ఎదుర్కొనే  ఇసుక పర్రలలో సైతం రంగురంగుల కాప్సికం, స్ట్రాబెర్రీలను, మధురమైన పుచ్చకాయలను పండిస్తూ కోట్లకు పడగలెత్తిన రైతుల విజయగాథను ఈ సంచికలోనే చూడవచ్చు. అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ వంటివి గతంలో మనం, ముఖ్యంగా మన చిన్నపాటి పట్టణాలలో ఎరుగుదుమా? కేవలం కుంకుడుకాయ చెట్లు వేసి,కోట్లు సంపాదించడమే కాక, ప్రభుత్వ పురస్కారాన్ని కూడా అందుకున్న రైతు కథ కూడా యిలాంటిదే! వీరందరిలో వున్నదేమిటి? సరికొత్త మార్గాలను అన్వేషించి, కొంత సాహసంతో ముందడుగు వేసే చైతన్యమే కదా! మామూలు టమాటాల ధర నానాటికి తీసికట్టుగా వున్నప్పుడు కూడా, బేబీ టమాటాకు ధర ఎప్పుడూ వందల్లోనే వుంటుంది. బేబి పొటాటో (చిన్ని ఆలుగడ్డలు), సాంబారు ఉల్లిపాయలు, బేబీ కార్న్ (చిన్ని మొక్కజొన్న) వంటి వాటి సంగతి కూడా అంతే. ఇక ఔషధ మొక్క సంగతి సరేసరి!  ఇలా చెప్పుకుంటూపోతే అనేకం మన కళ్ళ ముందు కదులాడుతాయి. సాధారణ రైతులకు కొన్ని విషయాలలో అంత ఆవగాహన లేకపోయినా, ఎఫ్ పి ఓల సి ఇ ఓలు, పాలకవర్గం పెద్దలకైనా ఆ ఆలోచనాధోరణి వుండాలికదా! వారు సభ్య రైతులను ప్రోత్సహించి, ముందడుగువేసేలా చూడాలి కదా! ప్రయోగాలలో కొన్ని ప్రతికూలాలు కూడా వుంటాయనేది కాదనలేం. కాని, ఏదో ఒకటైనా, ఎంతో కొంతైనా  ఆచరించి చూస్తే కదా ఫలితమైనా, అనుభవమైనా. ఒక్క ఆలోచన అద్భుతాలు సృష్టించవచ్చు. చక్కగా ఆలోచించి ప్రయత్నించడంలో తప్పులేదు కదా!


Edited, Printed, Published and owned by T.Chandra Sekhar Reddy; Printed at Kala Jyothi Process Pvt Ltd, Plot No.CFC-1&2, Survey No.18, E-city, SEZ, General Industrial Park, Raviryal and Srinagar, Maheswaram, Ranga Reddy District, Telangana - 501359 and Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally, Manikonda,Ranga Reddy District,Telangana-500089. Editor:T.Chandra Sekhar Reddy


**అజ్ఞానమే బానిసత్వం ; వివేకమే స్వేచ్ఛ**

# మహిళా సాధికారత


ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి** అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. కృష్ణమూర్తి**

**ఎడిటోరియల్ కమిటి: ఎన్ వినాయక రెడ్డి, ఎల్. భవాని, ఆర్. రమాదేవి, ఎం. భార్గవి, జి. శ్రీనివాస్, కె. శ్రీనివాస్, ఆర్ బ్రహ్మచారి**

**కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి , కన్సల్టెంట్ : కె. రఘురామరాజు**

**సమన్వయ సహకారం : పి. ఝాన్సీ లక్ష్మి ,**


## లోపలి పేజీలలో ....


- పేదరిక నిర్మూలన మంత్రం పి4: చంద్రబాబు 05
- ఎఫ్‌పిఓల సమాఖ్యల ఏర్పాటుకిది తరుణంకాదా 07
- పంటల తీరు మారితేనే ఆరోగ్యం,ఆనందం! 08
- నిరుపేదల గుర్తింపునకు ఏపిమాస్‌చే పి4సర్వే 11
- 'విప్రో కేర్స్' బృందం క్షేత్ర సందర్శన 12
- 'వాష్'అమలుతీరును పర్యవేక్షించిన వాటర్.ఆర్గ్ 13
- రిసోర్స్ పర్సన్లకు 'పట్టణ పోషణ పథకం' శిక్షణ 14
- ఏపిమాస్‌లో ఘనంగా మహిళా దినోత్సవం! 16
- ఆంధ్రప్రదేశ్‌లో మహిళాదినోత్సవ వరాల జల్లు 18
- సేంద్రియ వ్యవసాయం వైపు రైతు అడుగులు 21
- ప్రకృతివ్యవసాయానికి దక్కిన ఉగాది పురస్కారం 22
- సివిల్ జడ్జ్‌గా మొట్టమొదటి గిరిజన మహిళ! 23
- 'ప్రకాశం' డ్వామాలో అక్రమాలు 24
- మహిళా సమాఖ్య ఎన్నికల్లో అవకతవకలు 26
- తెలంగాణాలో చేనేతల రుణాల మాఫీ 27
- తెలంగాణాలో ఆహారశుద్ధి పరిశ్రమలు 28
- ఆరు నెలల్లో టమాట ప్రాసెసింగ్ యూనిట్లు 29
- జాఫ్రా సాగుతో గిరిజన రైతులకు సిరులు 30
- టమాటా పొడి ఇలా తయారుచేసుకోండి 31
- పాలిహౌస్‌లతో ఆఊళ్ళో ప్రతిరైతూ కోటీశ్వరుడే 32
- కుక్క కరిస్తే టీకా మందుతో సరిపోదు ! 34


## 'మహిళాభివృద్ధి సొసైటీ' (ఏపిమాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశం లోని ఇతర అనేక రాష్ట్రాలలో మహిళా స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడంకోసం 'మహిళా సాధికారత 'పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.


| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్ళకు | : | రూ. 200 |
| మూడేళ్ళకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | |
|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**

మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118
Web: www.apmas.org, E Mail: info@apmas.org


పొరపాటు చేశారని చిన్నచూపు చూడకు, నీ పొరపాట్ల మాట మరువకు

# పేదరిక నిర్మూలన మహా మంత్రం పి4: చంద్రబాబు

**ఆం**ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు 'మార్గదర్శి–బంగారు కుటుంబం.. పీ4–జీరో పావర్టీ' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రణాళిక ద్వారా పేదరిక నిర్మూలన, సమాజ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

"మనతోపాటు పుట్టినవాడికి తిండిలేదు, మనం పెద్ద పెద్ద ప్యాలెస్‌ల్లో ఉంటే.. వాడికేమో ఇల్లు లేదు. మీలో చాలామంది సమాజం వల్ల పైకి వచ్చారు. కాబట్టి తిరిగి దానికి ఎంతో కొంత ఇవ్వాలి. పేదవాళ్లుగానే ఉన్న మీతోటి వారిని పైకి తీసుకొచ్చే బాధ్యతను సంపన్నులు తీసుకోవాలి. దీనిని ప్రభుత్వం పర్యవేక్షించాలనే 'మార్గదర్శి–బంగారు కుటుంబం.. పీ4–జీవో పావర్టీ' అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇది జరిగితే తన జన్మ చరితార్థమవుతుందన్నారు.

తెలుగు జాతిని తెలివైన జాతిగా మార్చే బాధ్యతను మార్గదర్శులకు ఆయన అప్పజెప్పారు. కెరీర్లో ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక చాలామంది అవకాశాలు వినియోగించుకోలేకపోతున్నారని, వారందరికీ మాట సాయం, ఆర్థిక సాయంచేసి.. వారి కెరీర్‌ను డిజైన్ చేయాలని పిలుపిచ్చారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్–పార్టనర్‌షిప్–పీ4' కార్యక్రమాన్ని 'మార్గదర్శి–బంగారు కుటుంబం.. పీ4–జీరో పావర్టీ' పేరిట మార్చి 30వ తేదీన అమరావతిలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు ప్రారంభించారు

**మొదటి ఫేజ్ జీరో పావర్టీ :** అవసరమైన అందరికీ విద్య, వైద్యం.. అన్నింటిలో సహకారం అందించాలనేదే నా జీవిత ఆశయం. చివరిగా ఆర్థిక అసమానతలు లేకుండా ఉండే వ్యవస్థ. అందరికీ సమానావకాశాలు కల్పించి అందరినీ సమానంగా చూడాలి. ఇది ప్రపంచానికి ఆదర్శం కావాలి. ఇలాంటి మంచి కార్యక్రమానికి అందరూ సహకరించాలి' అని కోరారు. విశ్వావసు నామ సంవత్సరం లో తెలుగువారు ప్రపంచస్థాయి గుర్తింపు పొందాలని, వారు చరిత్రను తిరగ రాయాలన్నది తన ఆకాంక్షగా పేర్కొన్నారు.

**ఆ గౌరవం, తృప్తి రావు..**

డబ్బులున్నవారికే ఎక్కువ కష్టాలుంటాయి. వాటిని ఎలా కాపాడుకోవాలనే టెన్షన్ ఉంటుంది. అందుకే బీపీలు వస్తున్నాయి. మీరు సంపాదించింది మీ ప్రాణాలు పోయాక, మీవెంట రాదు. మీ పిల్లలకు చెందుతుంది. ఆర్థికంగా ఒక స్థాయికి వచ్చిన వాళ్లు మంచి పేరు కోసం, ప్రజల మెప్పు కోసం పని చేస్తారు. మీ తెలివితేటలు, ఆలోచనలు, సంపదతో కుటుంబాలను, సమాజాలను మార్చగలిగితే దానివల్ల వచ్చే గౌరవం, తృప్తి.. ఇక దేనివల్లా రావు. ఒక్కొక్కరికీ 20, 30 కంపెనీలున్నాయి. పీ4 కింద మీరు చేయాల్సిన పనులను కూడా ఒక కంపెనీగానే అనుకోండి. పేదల జీవితాల్లో మార్పు రావాలంటే ఏం చేయాలో చేయండి. తెలుగు జాతిని తెలివైన జాతిగా తయారుచేసే బాధ్యత మార్గదర్శులకు అప్ప జెబుతున్నా. ప్రభుత్వం నుంచి ఆ కుటుంబాలకు మౌలిక సదుపాయాలన్నీ ఇస్తాం. కానీ వాళ్ల కెరీర్‌ను బాగుచేసే బాధ్యత మార్గదర్శులదే. ఆగస్టు 15నాటికి ఒక రూపం తీసుకొస్తాం. వచ్చే ఉగాదినాటికి ఏం చేశామో చెబుతాం.

**సంపద కొందరికే పరిమితం కారాదు: చంద్రబాబు**

అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, జర్మనీ.. ఎక్కడకు వెళ్లినా భారతీయులే ఎక్కువ. ఆయా దేశాల్లో ఎక్కువ డబ్బులు సంపాదించే తెలివితేటలు ఉండే ఏకైక జాతి మనదే. వారిలో కనీసం 30 మంది తెలుగువారు ఉండాలనేది నా ఆకాంక్ష.. స్వార్థం కూడా. అందుకోసమే పని చేస్తున్నాను.

గతంలో ప్రపంచం మొత్తం యూదుల గురించి మాట్లాడేవారు. రేపు ఆంధ్రప్రదేశ్, తెలుగు జాతి గురించి మాట్లాడుకోవాలి. ఏ సమస్య అయినా పరిష్కరించే శక్తి సామర్థ్యాలు వారికి ఉన్నాయని నిరూపించుకోవాలి.

రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. చంద్రబాబు విజన్ వల్లే పీ4 సాధ్యమైందని, 2047

ఒకరిని అంచనావేయడం వల్ల వారెలాంటివారో తెలిసే కంటె నీవెలాంటివాడివో నీకు తెలుస్తుంది.

నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించేందుకు ఇది ఉపయోగ పడుతుందని చెప్పారు.

**ఇది ప్రజలకు ఎంతో చేయాలని తపనవున్న ప్రభుత్వం**

విజనరీ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు పి4 అనే ఒక ఉత్తమమైన, ఉన్నతమైన ఆలోచనతో వచ్చారని, తోటివారికి సహాయంచేసే సత్తా వున్నవారు ఎందరో వున్నారని, వారు ఈ అద్భుతమైన ఆలోచనను సరిగా అర్థం చేసుకుంటే, సహాయం చేయడానికి వెనుకాడరని మేఘా ఇంజినీరింగ్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

తమ సంస్థ 20కి పైగా దేశాలలో సేవలు అందిస్తున్నదని, ఎందరో ముఖ్యమంత్రులను, ప్రధానులను, దేశాధ్యక్షులను చూస్తామని, తాను చూసినంతలో యిక్కడ వున్న ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేయాలని తపన వున్న ప్రభుత్వమని, ఈ ప్రభుత్వాన్ని సరిగా ఉపయోగించుకుంటే మెరుగైన జీవితం ఎంతో సులభంగా పొందవచ్చునని శ్రీ కృష్ణారెడ్డి సలహా యిచ్చారు.

ముఖ్యమంత్రి ఇటీవల తమ ఊరికి వచ్చినపుడు పి4 గురించి తనతో చెబుతూ, ఇది పరిస్థితినంతా మార్చివేయగల గొప్ప ప్రాజెక్ట్ అని, మీరు ఈ రాష్ట్రం నుంచి వెళ్ళారు, సమాజానికి మీలాంటివారు ఎంతో చేయాలని ఆయన ఎంతో ఉద్వేగంగా మాట్లాడారని శ్రీ కృష్ణారెడ్డి గుర్తు చేసుకున్నారు. తనను గుడ్లవల్లేరు మమడలాన్ని దత్తత తీసుకోమని ముఖ్యమంత్రి కోరారని, తాను, తమ మెగా కంపెనీ ఎప్పుడూ యిలాంటి మంచిపనులకు ముందుంటామని ముఖమంత్రిగారికి హామీ యిచ్చి, వెంటనే హైదరాబాదుకు చెందిన ఒక సర్వే బృందాన్ని గుడ్లవల్లేరు మండలంలో ఏమి వున్నాయో, ఏవి లేవో, సమస్యలేమిటో తెలుసుకోవడంకోసం సర్వే చేయించానని శ్రీ కృష్ణారెడ్డి వివరించారు.

తాను గుడ్లవల్లేరు మండలంలో పుట్టినా చిన్నప్పుడే హైదరాబాదు వెళ్ళి అక్కడే స్థిరపడడంతో యిక్కడి విషయాలు తెలియవని, అందుకని గుడ్లవల్లేరు మండలమంతా సర్వే చేయమని చెప్పానని అన్నారు.

తమ మండలంలో 22 గ్రామాలు, 53 వేలమంది ప్రజలు వున్నారని, వీటిలో 12 గ్రామాలలో జరిగిన సర్వే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలను బయట పెట్టిందని ఆయన అన్నారు. ఈ గ్రామాలలో 10–15 శాతం మందికి అసలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వున్నట్టే తెలియదని, యిప్పుడు ఈ పి4 ప్రాజెక్ట్ ద్వారా ప్రజలకు చాలా చేరువై చాలా చేయగలుగుతామనే నమ్మకం కుదిరిందని ఆయన అన్నారు. ■

## పాడి పరిశ్రమకు ప్రోత్సాహం

**దే**శంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు పాడి పరిశ్రమకు అవసరమైన ఆధునిక మౌలిక వసతుల కల్పన దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సవరించిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్జీఎం), నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డెయిరీ డెవలప్‌మెంట్ (ఎన్‌పీడీడీ) పథకాల ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు అదనంగా రూ.2 వేల కోట్ల నిధులను కేటాయించింది. దీంతో ఈ పథకాలకు అందుబాటులోకి వచ్చే నిధుల మొత్తం రూ.6,190 కోట్లకు పెరిగింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్‌కు తాజాగా మరో రూ.వెయ్యి కోట్లు కేటాయించింది.

దీంతో ఆర్జీఎం కార్యక్రమానికి 15వ ఆర్థిక సంఘం కాలం(2021–22 నుంచి 2025–26 వరకు)లో వెచ్చించే మొత్తం రూ.3,400 కోట్లకు చేరింది. పాల సేకరణ, సేకరించిన పాల శుద్ధికి అవసరమైన మౌలిక వసతుల ఆధునికీకరణతో పాటు నాణ్యమైన పాడి పశువుల సంతతి వృద్ధికీ ఈ నిధులను వెచ్చించనున్నారు. దీంతో రైతుల ఆదాయం మరింత పెరుగుతుంది. ■

పుస్తకాలు లేని గది ఆత్మలేని శరీరం లాంటిది

# ఎఫ్ పి ఓల సమాఖ్యల ఏర్పాటుకు యిది తరుణం కాదా?

స్వయంసహాయ సంఘాల సమాఖ్యల మాదిరిగానే, ఎఫ్ పి ఓలకు కూడా సమాఖ్యలను ఏర్పాటు చేయాలనే ఆలోచన కొంతకాలంగా సుడులు తిరుగుతున్నది. అయితే, అది ఆలోచన స్థాయి దాటి, అస్పష్టంగానైనా ఒక రూపానికి రావడంలేదు. వందకు పైగా ఎఫ్ పి ఓలతో ప్రత్యక్షంగా కలసి పని చేస్తూ, మరికొన్ని ఎఫ్ పి ఓ లతో పరోక్ష అనుబంధం కలిగివున్న ఏపిమాస్ సైతం నిన్నమొన్నటి వరకు ఈ విషయంలో దాదాపుగా తర్జన భర్జనలకే పరిమితమైంది. కాని, ఎన్నాళ్ళీ సందిగ్ధం? కనీసం ఈ రకమైన ఆలోచన కలిగిన కొందరు నిపుణులైనా కలసి కూచుని ఆలోచనలను పంచుకుంటే ఒక ముందడుగైనా వేసినట్టవుతుంది కదా అని ఏపిమాస్ సి ఇ ఓ, ఎండి శ్రీ సి ఎస్ రెడ్డి భావించి, ఈ విషయమై ఒక మేధో మధన సదస్సు (బ్రైన్ స్టార్మింగ్ వర్క్‌షాప్) ఏర్పాటు చేయాలని నిర్ణయించి మార్చి 15 వ తేదీన హైదరాబాదులోని ఏపిమాస్ ప్రధాన కార్యాలయంలో అభివృద్ధి రంగ హేమాహేమీలతో ఒక కార్యశాలను ఏర్పాటుచేశారు.

ప్రొఫెసర్ ఎస్ శ్రీరాం సంధానకర్తగా వ్యవహరించిన ఈ మేధో మధన సదస్సులో శ్రీ సి ఎస్ రెడ్డితో పాటు, అభివృద్ధి రంగ నిపుణులు శ్రీ ఇమ్మాన్యుయల్ ముర్రే, శ్రీ నరేంద్ర కండే, శ్రీమతి సలీనా పాట్కర్, సి ఎం ఎస్ సంస్థ నుంచి శ్రీమతి పూజ, శ్రీ రఘు, వృత్తి సంస్థ నుంచి శ్రీమతి రాగిణి, సి ఎస్ ఏ సంస్థ నుంచి శ్రీ రాంబాబు, ఏపిమాస్ నుంచి పాలకవర్గం సభ్యురాలు శ్రీమతి గౌరి, శ్రీ సతీష్ కుమార్, శ్రీ సత్యదేవ్, శ్రీ విజయకుమార్ పాల్గొన్నారు.

సదస్సులో ఎఫ్ పి ఓలకు సంబంధించిన వివిధ అంశాల పైన, ఎఫ్ పి ఓల సమాఖ్య ఏర్పాటులోని అనుకూల ప్రతికూలాలపైన, సాధకబాధకాల పైన కూలంకషంగా చర్చోపచర్చలు జరిగాయి. మొత్తంమీద ఈ చర్చల సారాంశం ఎఫ్ పి ఓల సమాఖ్యల ఏర్పాటుకు యింకా తగిన తరుణం ఆసన్నం కాలేదేమోనని, వాతావరణం మరికొంత సానుకూల దశకు చేరేవరకు వేచివుండడం మంచిదనే అభిప్రాయానికి వచ్చింది.

**చర్చించిన వివిధ అంశాలు :**

ఎఫ్‌పిఓలకు అనువైన సమాఖ్యను ఏర్పాటు చేయడానికి ముందుగా ఆ సమాఖ్యలకు కావలసిన ప్రాథమిక అవసరాలేమిటో ముందుగా నిర్దిష్టంగా అంచనా వేయగలగాలి.

సహకార సంస్థలలో వ్యవస్థాపకులు వైదొలగిన తరువాత తదనంతర నిర్వాహకులు విజయవంతంగా సంస్థలను నడపగలుగుతారా అనేది అనుమానమే

సమాఖ్యలలో ఎఫ్ పి ఓల యాజమాన్య నియంత్రణ ప్రధానమైన సవాలు. చాలా సందర్భాలలో ప్రస్తుత పాలకవర్గ సభ్యుల సామర్థ్యాలు వైవిధ్యమైన ఉత్పత్తులు, వాటి ప్రాసెసింగ్ సంక్లిష్టతలను సమర్థంగా ఎదుర్కోవడానికి సరిపోవనేది గుర్తుంచుకోవాలి.

సమాఖ్యలు ప్రాసెసింగ్ కార్యకలాపాలను చేపడితే ఫ్ పి ఓ లకు లేదా సభ్యులకు చేకూరే అదనపు ప్రయోజనాలేమిటో తెలియదు

ఎఫ్ పి ఓ సమాఖ్యలను ఏర్పాటు చేస్తే గ్రాంట్లు అందుతాయనే ఏకైక కారణంతో సమాఖ్యలను ఏర్పాటు చేయడం తగదు,

నేరుగా సమాఖ్యల ఏర్పాటుకు వెళ్ళడం కాకుండా, అవకాశమున్నంతలో ప్రాసెసింగ్, ఉత్పత్తులనిల్వ వంటి విలువపెంపు చర్యలను ఏదైనా ఒక కీలక ఎఫ్ పి ఓ చేపట్టడం (దీనినే హబ్ స్పోక్ మోడల్ అంటారు) బాగుంటుంది.

నేరుగా సమాఖ్యలను ఏర్పాటు చేయడం కాకుండా, యిప్పుడు వున్న ఎఫ్ పి ఓలను మరింత పటిష్ఠపరచి, లాభదాయకాలుగా తీర్చిదిద్దాలి.

మొత్తంమీద ఎఫ్ పి ఓ ల సమాఖ్యల ఏర్పాటుకోసం తొందరపడకుండా, సమాఖ్యల ఏర్పాటులోని అన్ని అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని ఏకాభిప్రాయం వ్యక్తమైంది.

■

# పంటల తీరు మారితేనే ఆరోగ్యం,ఆనందం!

**- సి. గోపాలరాజు**

**నేటి** మన ఆధునిక సాంప్రదాయ వ్యవసాయం నుండి మనం తీసుకునే ఆహారం వరకు జరుగుతున్న పరిణామంలో, వాతావరణంలో, వ్యవసాయ పద్ధతులలో ఎన్నో మార్పులు వచ్చాయి. దీనివలన వలన భావితరాలకు మనం ఏమి ఇస్తున్నాము అని ఆలోచిస్తే పేర్లు తెలియని రోగాలు, ఊబకాయం, మానసిక రుగ్మతలు, ఆకస్మిక మరణాలు వంటివి మన పాలిట ప్రకృతి శాపాలుగా మారుతున్నాయి. పంట పండించే రైతు మొదలు, వాటిని వినియోగించే సామాన్య వినియోగదారుల వరకు ప్రకృతి వ్యవసాయం, పంటలు, వంటలు , ఆరోగ్యం అనే విషయాలపై అవగాహన కల్పించాలనే సంకల్పంతో ఉమ్మడి 18 స్వచ్ఛంద సంస్థలు కలసి 'అనంత సుస్థిర వ్యవసాయ వేదిక' కన్వీనరు డా. వై.వి.మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో 2025 మార్చి 22, 23, 24 తేదీలలో అనంతపురం పోలీస్ కన్వెషన్ సెంటర్‌లో మేళా నిర్వహించారు.

**అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఉద్దేశాలు**

1. పౌష్టికాహారమే ఆరోగ్యమనే భావనను ప్రజలలోకి తీసుకొని పోవడం.
2. మన భౌగోళిక, వాతావరణ పరిస్థితుల కనుగుణంగా ప్రకృతి అనుకూల వ్యవసాయాన్ని, పంటలను, వంటలను, జీవనోపాధులను ప్రోత్సహించడం.
3. వాతావరణ మార్పులు, వ్యవసాయం, ఆహారం, ఉమ్మడి వనరులు, ప్రజలు, పర్యావరణం, ఆరోగ్యంతో ఉన్న విడదీయలేని సంబంధాన్ని, దాని ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేయటం.

మొదటి రోజు మేళాను ఉదయం 10:30 గంటలకు ఎన్ ఐ ఆర్ డి - ఆర్ డి హైదరాబాద్ విశ్రాంత డైరెక్టర్ జనరల్ శ్రీ డబ్ల్యు ఆర్ రెడ్డి, ఎన్ ఐ ఆర్ డి - ఆర్ డి కాశ్మీర్ విశ్రాంత డైరెక్టర్ జనరల్ శ్రీ గోపాల్ రెడ్డి, వేదిక కన్వీనర్ ఎ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డా. మల్లారెడ్డి మేళా ద్వారాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

వేదిక సభ్యులు శ్రీ బలరాం (జన జాగృతి డైరెక్టరు) గారు అతిధులను చిరుధాన్య కంకుల గుచ్ఛంతో వేదిక పైకి ఆహ్వానించారు. విశిష్ట అతిధి ప్రకృతి వ్యవసాయ ఉద్యమకారులు శ్రీ విజయరాం గారు, అనంతపురం మాజీ కలెక్టర్ శ్రీ బి. జనార్ధనరెడ్డి, అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ కుమారి వినూత్న , విశ్రాంత ఐఎఎస్ శ్రీ డబ్ల్యు.ఆర్. రెడ్డి, విశ్రాంత ఐపిఎస్ శ్రీ గోపాల్ రెడ్డి, నాబార్డ్ విశ్రాంత సిజిఎం శ్రీ మోహనయ్య , ఏపిమాస్ మేనేజింగ్ డైరెక్టర్ & సిఈఓ శ్రీ సి.యస్. రెడ్డి గారు మరియు వేదిక కన్వీనర్, డా. మల్లారెడ్డి గారు, అనంతపురం డిఏఓ శ్రీమతి ఉమా మహేశ్వరమ్మ గారు, నాబార్డ్ డిడిఎం శ్రీమతి అనురాధ, డిహెచ్ఓ శ్రీ నరసింహారావు , యంఐపి పీడీ శ్రీ రఘునాధ



శ్రీ గోపాలరెడ్డి, శ్రీ త్రిలోచన శాస్త్రి, శ్రీ బండి వెంకటేశ్వర్లు, శ్రీ పంతంగి రాంబాబు

నిన్ను పదేపదే వేధించే వారివల్ల నీ ఆత్మబలం పెరుగుతున్నట్టు , వారి బలం క్షీణిస్తున్నట్టు




రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా డిఏఓ శ్రీ వై వి. సుబ్బారావు, వేదిక సభ్యులైన 18 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వేదిక పైకి ఆశీను లయ్యారు. వేదిక పైన మొదటి రోజు వ్యాఖ్యాతగా శ్రీ సి.యస్. రెడ్డి గారు వ్యవహరించారు.

డా. మల్లారెడ్డి వేదిక ఏర్పాటు ఉద్దేశ్యం గూర్చి వాతావరణ పరిస్థితుల కనుగుణంగా ప్రకృతి అనుకూల వ్యవసాయాన్ని విస్తరించడం, వంటలను, జీవనోపాధులను ప్రోత్సహించాలి. పౌష్టికాహారం, వాతావరణ మార్పులు, వ్యవసాయం, ఆహారం, ఉమ్మడివనరులు, ప్రజలు, పర్యావరణ ఆరోగ్యంతో ఉన్న విడదీయలేని సంబంధం, దాని ప్రాముఖ్యతను గూర్చి తెలియచేసారు.

శ్రీ జనార్ధనరెడ్డి నీటి దినోత్సవ సందర్భంగా నీటి సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియచేశారు. ఒకప్పుడు ఆహారం ఉత్పత్తి తక్కువ కానీ నేడు మన అవసరం మించి ఉన్నది, కానీ అది పర్యావరణానికి, ఆరోగ్యానికి మేలు చేసే విధంగా ఉండాలి అని తెలియచేశారు.

శ్రీ డబ్ల్యు.ఆర్. రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ , శ్రీ గోపాల్ రెడ్డి నాబార్డ్ రిటైర్డ్ సిజిఎం శ్రీ మోహనయ్య గారు, ఏపీమాస్ మేనేజింగ్ డైరెక్టర్, సిఈఓ శ్రీ సి.యస్.రెడ్డి ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత, పద్ధతులు, పకృతి వ్యవసాయ చేస్తున్న రైతుల గూర్చి వక్తలు ప్రసంగించారు.

ప్రకృతి వ్యవసాయ ఉద్యమ నాయకుడు, విశిష్ట అతిథి శ్రీ విజయరాం మాట్లాడుతూ శ్రీ సుభాష్ పాలేకర్ గారు చెప్పిన విధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయడం వలన ఒక ఎకరాకు కనీసం మూడు లక్షల నుండి ఆరు లక్షల వరకు ఆదాయం పెరుగుతుంది. విషతుల్యమైన ఎరువులు, పురుగు మందులు వేసి మన భూమిని విధ్వంసం సృష్టించాము. దానిని మనం ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా మనమే ఆరోగ్యకరమైన విధంగా మార్చాలి అన్నారు. రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

స్వచ్ఛంద సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు, ప్రాసెసింగ్ రెడీ టూ ఈట్ మెటీరియల్, న్యాచురల్ ఫుడ్స్, ఆయిల్, దేశవాళి విత్తనాలు, కషాయాలు, వంటివి 14 స్టాల్స్ , ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసిన 8 స్టాల్స్, మొత్తం 22 స్టాల్స్ ను అతిథులు, రైతులు తిలకించారు.

**రెండవరోజు**

రెండవ రోజు విశిష్ట అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వతంత్ర శాస్త్రవేత్త డా. ఖాదర్‌వలీ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మేధావులు, విజ్ఞానులు ప్రజలకు ఆరోగ్యకరమైన పంటల గూర్చి తెలియ చేయకపోవడం వలన ఈరోజు ప్రజలంతా అనారోగ్యం బారిన పడుతున్నారు. హరిత విప్లవం ఒక మంచికోసం చెబితే మనం దానిని చెడుగా వాడుతున్నాము. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం వలన

**దురాగతాలు చేసే వారికంటె ఉలుకుపలుకు లేకుండా వుండేవారి వల్లనే మరింత చేటు**

భూమి చెడిపోయినది. వరి అన్నం తినడం వలన షుగర్, ఆస్తమా, బీపీ , ఊబకాయం వంటి రోగాలు వస్తున్నాయి. జన్యు మార్పిడితో వచ్చిన ఆహారం తినడం వలన ఒళ్ళు గుల్లబారింది. నేల కాంక్రీటు అయింది.

ఒకప్పుడు చిరు ధాన్యాలతో పండించి తినిన రైతు ఎలాంటి అనారోగ్యం లేకుండా ఉండేవారు. కానీ నేడు కార్పొరేట్ కంపెనీ వారు చిరుధాన్యాలను కూడా జన్యు మార్పిడి చేయడానికి వెనుకాడరు. దీనిని రైతులే కాపాడుకోవాలి.

ప్రభుత్వం చేబట్టే వ్యవసాయ రంగంలో, పాలసీలలో, పద్ధతులలో మార్పు రావాలి. రైతులకు రసాయనిక ఎరువులపై ఇచ్చే సబ్సిడీలను తీసి రైతులను ఆదుకోవాలి. చౌకధర దుకాణాలలో వరి బియ్యం స్థానంలో చిరు ధాన్యాలను ప్రోత్సహించాలి. చిరుధాన్యాలు ప్రాసెసింగ్ ఫుడ్ పై జిఎస్టీ ఎత్తివేయాలి, అప్పుడే రైతులకు మంచి జరుగుతుంది అని పేర్కొన్నారు. చిరుధాన్యాలు, పంటలు, ఆరోగ్య విషయాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేశారు.

సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్ మెంట్ (సిసిడి) వ్యవస్థాపకులు , సిఈఓ ప్రొఫెసర్ త్రిలోచన్ శాస్త్రి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు రైతు సంస్థల ద్వారా ప్రాథమిక ప్రాసెసింగ్, విలువ జోడింపు, ప్యాకింగ్, బ్రాండింగ్ చేసి విక్రయించినట్లయితే రైతు పంటలకు గిట్టుబాటు ధర వస్తుంది. దానికి కావలసిన సహాయక సహకారాలను మేము అందిస్తామని తెలియచేశారు.

**మూడవరోజు**

మూడవ రోజు ఉదయం 10:30 గంటలకు విశిష్ట అతిథులు సిఆర్ఐడిఎ మాజీ సంచాలకులు డా. బండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న వాతావరణానికి అనుకూలమైన పంటలు వేయడం తెలుసుకోవాలి. భూసార సంరక్షణ చేబట్టాలి, నీటి సంరక్షణ చేయాలి. రైతులు పంట మార్పిడి విధానాల ద్వారా దిగుబడి పెంచాలి. పంటల భీమా చేయాలి. ప్రభుత్వం కూడా పరిస్థితులకు తగ్గట్టుగా పరిష్కార మార్గాలను మార్చాలి అని కోరారు.

శ్రీ ప్రకృతివనం ప్రసాద్ మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారమే మన జీవన విధానాన్ని నిర్దేశిస్తుంది. చిరు ధాన్యాలతో మన ఆరోగ్యాన్ని మార్చుకోవచ్చునంటూ, చిరుధాన్యాల గూర్చి, ఆరోగ్యం గూర్చి వివరంగా తెలియచేశారు.

డిఏఓ శ్రీమతి ఉమామహేశ్వరమ్మ , నాబార్డ్ డిడిఎం శ్రీమతి అనురాధ గారు , ఏపీసిఎన్ఎఫ్ పీడీ లక్ష్మానాయక్ మాట్లాడారు.

చివరిగా వేదిక కన్వీనర్ డా. మల్లారెడ్డి గారు మేళా ముగింపు కార్యక్రమం గూర్చి మాట్లాడుతూ.. ఈ మేళాను ప్రతి సంవత్సరం ఒక్కొక్క ప్రత్యేక అంశంపై మేళాను నిర్వహిస్తామని తెలియచేశారు.

మేళాను దిగ్విజయం చేసిన వేదిక సభ్యులైన 18 స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, మేళాలో పాల్గొన్న ప్రభుత్వ సంస్థలకు డా. మల్లారెడ్డి గారి అధ్యక్షతన డిఏఓ శ్రీమతి ఉమామహేశ్వరమ్మ, నాబార్డ్ డిడిఎం శ్రీమతి అనురాధ , ఏపీసిఎన్ఎఫ్ పీడీ లక్ష్మనాయక్ గారి చేతుల మీదుగా మొమెంటోలను, పశంసా పత్రాలను అందించారు. ధన్యవాదాలతో భక్తర్ వలీ గారు కార్యక్రమాన్ని ముగించారు.

ప్రతిరోజూ మధ్యాహ్నం సభకు (మేళాకు) విచ్చేసిన రైతులందరికి, అతిధులకు,శాస్త్రవేత్తలకు, అధికారులకు ఉచితంగా చిరుధాన్యాలతో శుభ్రంగా, శుచిగా, రుచిగా తయారుచేసిన సామ పాయసం, కిచ్చిడి, పొంగల్, ఊదర్లతో బాత్, కొర్ర ముద్ద, గుమ్మడి స్వీట్ వంటి వంటలతో మూడురోజుల పాటు అందించారు.

మూడు రోజులలో దాదాపు 3000 మంది పైగా రైతులు, స్థానికులు మేళాకు హాజరయ్యారు. మూడు రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలవారు సభను అలరించారు. మూడు రోజులలో రైతు సంస్థలు తమ ఉత్పత్తులను దాదాపు 5 లక్షల రూపాయల వ్యాపారం చేశాయి. ■

**సమయం మించిపోలేదులే అనుకుంటూనే సమయం మించి పోవడం అసలు సమస్య**

# నిరుపేదల గుర్తింపునకు ఏపిమాస్ చే పి4 సర్వే

– జి. శ్రీనివాస్

**ఆం**ధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పి4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) సర్వేలో భాగంగా కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలంలో జిల్లా కలెక్టర్ శ్రీ డి.కే బాలాజీ ప్రోత్సాహంతో మీల్ సంస్థ (meil) ఆర్థిక సహకారంతో, ఏపిమాస్ సాంకేతిక సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో నిరుపేదలను గుర్తించే కార్యక్రమం మొదలైంది. గుడ్లవల్లేరు మండలంలో ఈ ప్రయోగాత్మక సర్వే 2025 మార్చి నెలలో ప్రారంభమైంది.

**ఈ సర్వే ముఖ్య ఉద్దేశం:**

- ♦ నిరుపేదలను గుర్తించటం (నిరుపేదలుగా పేర్కొన డానికి పాటించే నిర్దిష్ట ప్రామాణికాల ఆధారంగా)
- ♦ నిరుపేదల సమస్యలు, జీవనోపాధి అవసరాలను గుర్తించడం
- ♦ నిరుపేదల జీవనోపాధిని మెరుగుపరచడం

అనే మూడు అంశాలపై సమగ్ర ప్రతిపాదనను రూపొందించడం

ఈ ఆశయ సాధనకోసం ఏపిమాస్ సి.ఇ. ఓ శ్రీ సి.యస్ రెడ్డి, శ్రీమతి కళామణి, శ్రీ గంగాధర్, డా. శ్రీనివాస్, కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డి.కే బాలాజీతో, జిల్లా యితర అధికారులతో, గుడ్లవల్లేరు మండల ప్రజాపరిషత్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ విజయసారథి, మండల సిబ్బందితో చర్చించి, సర్వేపై ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారి నిర్ణయం మేరకు గుడ్లవల్లేరు మండలంలోని కుచికయాలపుడి పంచాయితి గ్రామంలో ఆ ప్రణాళిక ప్రకారం సర్వేను నిర్వహించాము.

అనంతరం మార్చి 17 వతేదీన మండలంలోని మిగతా గ్రామాలలో నిరుపేదల గుర్తింపు ప్రక్రియ మొదలైంది. నిరుపేదలను గుర్తించే ప్రక్రియలో ఏపిమాస్ అనుసరించే వ్యూహం ఏమిటంటే, గ్రామాన్ని సందర్శించి, మొదట గ్రామ పంచాయతీవారు అందించిన కుటుంబాల జాబితా ప్రకారం కుటుంబాల ఆస్తిపాస్తులకు అనుగుణంగా ఏ కుటుంబ స్థాయి ఎంతో (వెల్త్ ర్యాంకింగ్) నిర్ణయించడం.

గ్రామ సంఘాల సమావేశం నిర్వహించి, ఆ సమావేశంలో ప్రజల భాగస్వామ్యంతో నిరుపేదలను గుర్తించాలి కాబట్టి నిరుపేదలను గుర్తించటానికి ఆ గ్రామం గురించి, గ్రామ ప్రజల జీవన విధానం గురించి వారికి తెలిసిన సమాచారాన్ని అందించే ఐదుమంది కీలక సమాచారదారులను (కీ ఇన్‌ఫార్మెంట్స్ ను) ఎంపిక చేసి వారి ద్వారా నిరుపేదలను గుర్తించటం. గుర్తించిన నిరుపేదల యిళ్ళకు పరిశీలకులను పంపి వారి ద్వారా సమాచారాన్ని సేకరించడం.

ఏపిమాస్ నుండి శ్రీమతి కళామణి, శ్రీ కందికొండ శ్రీనివాస్, శ్రీ జి. శ్రీనివాస్, శ్రీ గంగాధర్, నలుగురు సూపర్ వైజేర్లు, పన్నెండు మంది ఇన్వెస్టిగేటర్లు మండల పరిషత్ అధికారులు, గ్రామ పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది సహకారంతో ఈ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది.

మార్చి 17 వ తేది నుండి మార్చి 27 వ తేదీ వరకు పది పంచాయతీలు, 114 క్లస్టర్ లు, 6332 కుటుంబాల నుండి 600 నిరుపేదల కుటుంబాలను గుర్తించటం జరిగింది. ఇప్పటికి ఆరు పంచాయితీలలో 439 నిరుపేదల కుటుంబాలను సందర్శించి, సర్వే చేసి, ఇంటర్వ్యూ చేసి వారి వివరాలు నమోదు చేయటం జరిగింది.

మార్చి 28వ తేదీన జిల్లా కలెక్టర్ గుడ్లవల్లేరు మండలాన్ని సందర్శించి ఈ అధ్యయన వివరాలను సమీక్షించి, ఏపిమాస్‌కు కొన్ని సలహాలు, సూచనలు యిచ్చారు. మిగిలిన గ్రామ పంచాయతీలలో కూడా నిరుపేదలను గుర్తించే ప్రక్రియ వెంటనే కొనసాగనున్నది. ■

**నీవు చేయవలసింది నీ సవాళ్లను పరిమితం చేసుకోవడం కాదు, నీ పరిమితులను సవాలు చేయడం**

# 'విప్రో కేర్స్' బృందం క్షేత్ర సందర్శన

– భవాని, జాహ్నవి

పట్టణ పోషణ పథకానికి (యు ఎన్ పి) సహకారం అందిస్తున్న 'విప్రో కేర్స్' సంస్థ ప్రతినిధులు ఆకాంక్ష, పార్వతి మార్చ్ 25 , 26 తేదీలలో మెహదీపట్నం, కార్వాన్ ప్రాంతాలలో 'పట్టణ పోషణ పథక బృందం' పనిచేసే రెండు అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు.

కార్వాన్‌లోని యుసుఫ్‌నగర్ అంగన్వాడి కేంద్రంలో వారు పురుషుల బృందంతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో, పురుషుల తమ భార్యలు గర్భవతిగా ఉన్నప్పుడు, ప్రసవానంతర సంరక్షణలో వారి భాగస్వామ్యం గురించి వివరించారు. వారు తమ భార్యలు ఆరోగ్యంగా ఉండేందుకు సరైన పోషకాహారం కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటుగా, వారిని ప్రతి నెల ఆసుపత్రికి తీసుకొని వెళ్తాం అని చెప్పారు.

అంతేకాకుండా గర్భిణి మహిళని మధ్యాహ్నం రెండు గంటల విశ్రాంతి తీసుకోమని, ఐరన్, కాల్షియం మాత్రలని ప్రతి రోజూ వేసుకోమని సూచిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్క కుటుంబంలో ఇలాంటి సహాయాలు ప్రతి ఒక్క పురుషుడు చేయగల్గితే మహిళల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఏర్పడుతుందని విప్రో బృందం వారు ప్రస్తావించారు.

తర్వాత, వారు హీరానగర్ అంగన్వాడి కేంద్రంలోని గర్భిణులు, పాలిచ్చే తల్లులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారి ఆహార అలవాట్లు, ఆసుపత్రి పరీక్షల గురించి, గర్భధారణ సమయంలో ఎదుర్కొంటున్న ఆరోగ్య, పోషణ సంబంధిత సవాళ్లను నేరుగా తెలుసుకున్నారు. వారికి తగిన పోషకాహారం అందుబాటులో ఉందా, వైద్య పరీక్షలు సకాలంలో జరుగుతున్నాయా , ప్రసవానంతర సంరక్షణలో ఎలాంటి అవరోధాలు ఎదురవుతున్నాయి వంటి అంశాలపై కూడా వారితో మాట్లాడారు.



మరుసటి రోజు విప్రో బృందంవారు మణికొండలోని ఏపిమాస్ సంస్థలో పట్టణ పోషణ పథక బృందంతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ప్రాజెక్ట్ సాధించిన విజయాలు, నేర్చుకున్న విషయాలను యు ఎన్ పి వారు ప్రదర్శించారు. రాబోయే కార్యక్రమాలకు సంబంధించి యు ఎన్ పి ప్రణాళికలు , వ్యూహాలను పంచుకున్నాము. ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి కూడా బృందంతో లోతైన చర్చలు జరిపి, విలువైన సూచనలు అందించారు.

విప్రో బృందం వారు ఆరోగ్య కార్యకర్తలతో కూడా ముచ్చటించి, వారి ప్రావీణ్యం, విజయాలు, క్షేత్రంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్ళను గురించి తెలుసుకున్నారు. తర్వాత వారు క్షేత్రంలో ఆరోగ్య కార్యకర్తల అనుభవాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూడా చర్చించారు. ఈ పరస్పర చర్య విలువైన అభిప్రాయాలను అందించడంతో, భవిష్యత్తులో మా వ్యూహాలను మెరుగుపరచుకోవడానికి ఇది ఉపయుక్తంగా ఉంటుంది.

ఈ చర్చలో ప్రాజెక్ట్ సలహాదారు రమేశ్‌బాబు గారు, కె. శ్రీనివాస్ గారు, ప్రగతి గారు, జాహ్నవి గారు కూడా పాల్గొన్నారు. విప్రో బృందం చూపిన ఆసక్తికి, సహకారానికి పట్టణ పోషక పథక బృందం వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ■

నీ భవిష్యత్తుకు రూపుదిద్దేది నీ నిర్ణయాలే సుమా !

# 'వాష్' అమలుతీరును పర్యవేక్షించిన వాటర్.ఆర్గ్ బృందం

– కె. శ్రీనివాస్

నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతలపై అవగాహనను పెంపొందించి, అందరూ వాటిని చక్కగా పాటించేలా చేయడంకోసం ఏపిమాస్ 'వాష్' ప్రాజెక్టును నిర్వహిస్తున్నది. 'వాష్' ప్రాజెక్టు అమలు తీరును పర్యవేక్షించే సంకల్పంతో 'వాటర్.ఆర్గ్' సంస్థకు చెందిన 20 మంది విదేశీ ప్రతినిధుల బృందం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లోని మూడు ప్రాంతాల్లో మార్చి 3వ తేదీన పర్యటించింది. ఈ పర్యటనకు ముందు హైదరాబాదులోని హోటల్ తాజ్‌కృష్ణలో ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ... వాటర్.ఆర్గ్ సంస్థ ప్రతినిధుల బృందానికి ఏపిమాస్ సంస్థ గురించి, స్వయం సహాయక సంఘాలను, సమాఖ్యలను, ఎఫ్ పి ఓ లను బలోపేతం చెయ్యడానికి వివిధ ప్రభుత్వ సంస్థలతో కలసి నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఏపిమాస్ , వాటర్.ఆర్గ్ సంస్థల ఉమ్మడి భాగస్వామ్యంలో అమలు జరుగుతున్న వాష్ ప్రాజెక్టు కార్యక్రమాల గురించి వారికి తెలియజేశారు. అనంతరం ప్రతినిధి వర్గం మూడు బృందాలుగా విడిపోయి హైదరాబాద్‌లోని బాబు జగ్జీవన్‌రాంనగర్, భూపాల్‌నగర్, సంజయనగర్ లను సందర్శించారు.

ప్రతీ బృందానికి ఆయా ప్రాంత స్లం స్థాయి సమాఖ్యల, స్వయం సహాయ సంఘాల సభ్యులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశాలలో సంబంధిత సమాఖ్య రిసోర్స్ పర్సన్ సంఘ సభ్యులను పరిచయం చేసి, ప్రతి నెలా జరిగే సమాఖ్య సమావేశం తీరును నమూనాగా చూపించారు. ఆయా సమావేశాలలో సభ్యులకు నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతకు సంబంధించిన విషయాలలో ఏ విధంగా అవగాహన కలుగ చేస్తున్నదీ, తద్వారా సభ్యులు వాష్ రుణాలు తీసుకుని వారి ఇళ్ళల్లో నీరు, పారిశుధ్య వసతులను ఎలా మెరుగు పరచుకుంటున్నదీ తెలియచేశారు.

అనంతరం, ప్రతినిధి వర్గం సభ్యులు వాష్ రుణాలు తీసుకున్న కొంతమంది ఇళ్ళను సందర్శించి ఆ సభ్యులతో, వారి కుటుంబసభ్యులతో వాష్ కార్యక్రమాల అమలు తీరు గురించి ముచ్చటించారు. వాష్ రుణాలు తీసుకుని వారి ఇళ్ళలో వారు ఏర్పాటు చేసుకున్న నీటి టాంకులు, మరుగుదొడ్లు, నీటి పైపులు మొదలైనవి చూసి సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, వారి ఇళ్ళలో నిర్మించుకున్న మరుగుదొడ్లను గమనించి, సభ్యులను ప్రశంసించారు. వాష్ ప్రాజెక్టు ద్వారా స్వయం సహాయ సంఘాల సభ్యుల కుటుంబాలలో వస్తున్న మంచి మార్పులను అభినందించారు.

ఈ సందర్శనలను 'వాష్' ప్రాజెక్ట్ బృంద సభ్యులు శ్రీ కే. శ్రీనివాస్, శ్రీ ఆర్. బ్రహ్మచారి, శ్రీమతి కే. రాణి, ఎం. ప్రవీణ్, న్యూట్రిషన్ ప్రాజెక్టు మేనేజర్ ఎల్. భవాని, కమ్యూనిటీ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ ప్రాజెక్టు సభ్యుడు పి. యేసోబు సమన్వయపరిచారు. ■

## యువతకు జనరిక్ షాపులు

ఉన్న ఊళ్లో ఉద్యోగం దొరక్క, సిటీలకు వెళ్లే తాహతు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయిన యువతకు శుభవార్త అందించనుంది ఏపీ సర్కారు. నేరుగా ప్రభుత్వ సాయంతో స్వయం ఉపాధి పొందేందుకు ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నగరాలు, పట్టణాలు, మండలాల్లో నివసించే నిరుద్యోగ బీసీ యువతకు జనరిక్ షాపులు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించనుంది. జనరిక్ మందుల వాడకం పెరిగేలా చేస్తూనే బీఫార్మసీ, ఎంఫార్మసీ చదివి ఖాళీగా ఉన్న వారికి బీసీ సంక్షేమశాఖ తరపున రూ. 8 లక్షల రుణం అందించనుంది. ఇందులో రూ. 4 లక్షలు సబ్సిడీగా ఇస్తారని తెలుస్తోంది.

నీకే కాదు, నీశత్రువుకూ స్వేచ్ఛ అవసరమే ... లేకుంటే నీస్వేచ్ఛకు ప్రమాదం పొంచి వున్నట్టే !

# రిసోర్స్ పర్సన్లకు 'పట్టణ పోషణ పథకం' శిక్షణ

– ప్రగతి, జాహ్నవి

ఏపిమాస్ పట్టణ పోషణ పథకం బృందం వారు జి హెచ్ ఎం సి పరిధిలోని మెహదీపట్నం కార్వాన్ సర్కిల్స్‌లో మార్చి 18 నుండి 24 వరకు రిసోర్స్ పర్సన్లకు పుస్తక నిర్వహణ , ఆడిటింగ్ గురించి శ్రీ మురళి జాజున నేతృత్వంలో శిక్షణ నిర్వహించారు.

స్వయం సహాయసంఘాల మహిళలు నిర్వహించవలసిన పాత్ర, వారి బాధ్యతలు, వారు వ్యక్తిగతంగా, సామాజికంగా ప్రగతిని సాధించడంలో ఎదుర్కొనే సవాళ్ల గురించి చర్చించారు. మహిళలు స్వయం సహాయ సంఘాల ద్వారా సొంత ఆదాయ వనరులను పెంపొందించుకొని, ఆర్థిక స్వావలంబన సాధించడం, తమ సామాజిక పరిధిని విస్తరించుకుని నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించుకోవడం ప్రభుత్వ పథకాల నుండి లబ్ధి పొంది వృత్తి పరమైన శిక్షణలతో ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు సృష్టించుకోవడం గురించి వివరించారు.

వీటితోపాటు పంచసూత్రాలలో భాగంగా సంఘ సమావేశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకోవడం, ఆర్థిక లావాదేవీలను సరిచూసుకోవడం, రుణాలను సమర్థంగా ఉపయోగించుకోవడం , సక్రమంగా తిరిగి చెల్లించడం, పద్ధతి ప్రకారం అంతర్గత ఆడిట్లను నిర్వహించు కోవడాన్ని గురించి వివరించారు.

సంఘాల ఎదుగుదలలో ఎదురయ్యే సవాళ్ళు ఏమేమి ఉన్నాయో తెలుసుకునేందుకు సభ్యులను, చిన్న బృందాలుగా విభజించి తెలియజేయమన్నారు. వారు తెలిపిన వాటి ప్రకారం, ఆర్థిక నైపుణ్య లోపం వల్ల ఖాతాల నిర్వహణలో సరైన అవగాహన కొరవడడం, నిధుల లభ్యత లేకపోవడం లేదా తక్కువ వడ్డీ రుణాలకు పోటీ పెరగడం, సభ్యుల మధ్య సమన్వయం లేకపోవడం, విభేదాలు రావడం, డేటా సరైన విధంగా నమోదు కాకపోవడం, లావాదేవీలలో పారదర్శకత లోపం వంటివి ఉంటాయని సభ్యులు తెలియజేశారు. వాటిని నివారించేందుకు , ఎదుర్కునేందుకు కొన్ని పద్ధతులను వివరించారు. అవి:

1. ఖాతా పుస్తకాలను సక్రమంగా నిర్వహించడం.
2. కచ్చితమైన రికార్డింగ్ విధానాలను పాటించడం.
3. ఖర్చులను, ఆదాయాన్ని సక్రమంగా వర్గీకరించడం.
4. నెలనెలా పారదర్శకంగా ఆర్థిక నివేదికల తయారీ

## ఆంధ్రప్రదేశ్‌లో కరవు మండలాలు

ఆంధ్రప్రదేశ్‌లో కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించింది. వాటి వివరాలు: **తీవ్ర కరవు మండలాలు:** నంద్యాల జిల్లా కొలిమిగుండ్లబీ శ్రీసత్యసాయిజిల్లా రొద్దంబీ కర్నూలుజిల్లా ఆస్పిరి, కల్లూరు, కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్, మద్దికెర, ఓర్వకల్లు, గూడూరు, కోడుమూరు, వెల్దుర్తిబీ అనంతపురం జిల్లా బెళుగుప్ప, గుంతకల్లు, పెద్దవడుగూరు, తాడిపత్రి, ఎల్లనూరు, యాడికిబీ ప్రకాశంజిల్లా పుల్లలచెరువు, దొనకొండ, కురిచేడు,మర్రిపూడి, కంభం, తర్లుపాడు, పెద్దారవీడు, సంతనూతలపాడు, ఒంగోలు, వెలిగండ్ల, బెస్తవారిపేటబీ కడప జిల్లా దువ్వూరు, మైదుకూరు, బ్రహ్మంగారిమఠం, కాశినాయన, ఖాజీపేట,చాపాడు,ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, తొండూరు ఉన్నాయి. **మధ్యస్థ కరువు మండలాలు:** పత్తికొండ (కర్నూలు)బీ విడపనకల్లు (అనంతపురం)బీ మైలవరం (కడప)బీ తనకల్లు (శ్రీసత్యసాయి జిల్లా)బీబేతంచర్ల, బనగానపల్లి, సంజామల,ఉయ్యాలవాడ (నంద్యాలజిల్లా)బీ కొనకనమిట్ల, మార్కాపురం, చీమకుర్తి, చంద్రశేఖరపురం, పామూరు, రాచర్ల (ప్రకాశం జిల్లా) ఉన్నాయి

వీటివలన సంఘ నిర్వహణలో స్పష్టత పెరిగి సంఘం అభివృద్ధి చెందుతుందని సూచించారు. స్పష్టమైన ఆర్థిక నివేదికలు తయారుచేయడం కోసం అంతర్గత ఆడిట్ విధానాలను పాటించాలి.

ఇందులో భాగంగా పత్రాల పరిశీలన: ఖాతా పుస్తకాలు, లావాదేవీలను సమీక్షించడం, లావాదేవీల విశ్లేషణ: సరైన రికార్డింగ్ ప్రక్రియలను కచ్చితంగా పాటించామా అనే విషయాన్ని పరిశీలించడం, నివేదిక తయారీ: లోపాలను గుర్తించి నివేదిక రూపంలో అందించడం వంటివి వివరించారు.

ఇవే కాకుండా, సంఘాలను బలోపేతం చేయడానికి సరైన ప్రణాళికలు అమలు చేసే ఉత్తమ పద్ధతులు, సభ్యుల మధ్యలో ఐక్యతను పెంపొందించేందుకు ఐస్–బ్రేకింగ్ సెషన్లు నిర్వహించారు. శిక్షణ ప్రారంభ, శిక్షణ అనంతర పరీక్షలు నిర్వహించి సభ్యుల ఆలోచనలో, అవగాహనలో మార్పులను గురించి వివరించారు.

**ఆరోగ్య సంరక్షణపై మరింత శ్రద్ధ: సి ఎస్ రెడ్డి**

ఏపిమాస్ సీఈఓ శ్రీ సి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని స్త్రీ నిధి రుణ పథకం గురించి విలువైన సమాచారాన్ని అందించారు. ఈ పథకంలోని ప్రయోజనాలు, అర్హత ప్రమాణాలు, దీనివల్ల కలిగే లాభాలను గురించి చర్చించారు. అలాగే స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో క్రింది స్థాయి, పై స్థాయి విధానాల ప్రాముఖ్యతను వివరించారు.

కమ్యూనిటీ అభివృద్ధి ఎంత ముఖ్యమో గర్భిణుల, శిశువుల ఆరోగ్యం, అంగన్ వాడీలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యు పి హెచ్ సిలు), బస్తీ దవాఖానాలు, ఆరోగ్య, పోషణ కార్యక్రమాల మెరుగుదలపై దృష్టిపెట్టాలని సూచించారు.

రెండు సర్కిల్స్‌లోని సభ్యులకు సంఘాలపైన అవగాహన అనంతరం సంఘ సమావేశాలలో భాగంగా ఆరోగ్యం, పోషణ విషయాలపై పట్టణ పోషణ పథకం ప్రాజెక్టు మేనేజర్ ఎల్. భవాని ముందుగా భారతదేశంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం పోషణపైన వచ్చిన ఎన్.ఎఫ్.హెచ్.ఎస్. 5 నివేదికలను వివరించారు. తదుపరి 1,000 రోజుల జీవిత చక్రం ప్రాముఖ్యతను వివరించారు. ఇందులో గర్భిణీ దశ నుండి పిల్లలకు 2 సంవత్సరాలు వచ్చేవరకు గల ఆరోగ్య, పోషణ ఆవశ్యకతను ప్రోత్సహించేందుకు సంఘ సభ్యులు ఏ విధంగా సహకారం అందించాలో వివరించారు. సభ్యులు ఈ విషయమై వారి అనుభవాలను పంచుకున్నారు.

అనంతరం వాష్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వాష్ సంబంధిత కార్యక్రమాలకోసం రుణాలను ఉపయోగించేందుకు ప్రేరేపించే విధానాన్ని వివరించారు. కమ్యూనిటీ వాటర్ ప్లాంట్లు, వర్షపు నీరు సంగ్రహ విధానాలను వివరించడంతో పాటు, అవగాహన పెంచేందుకు ఆమె వీడియోలను ప్రదర్శించారు.

ఇంతేకాకుండా శిక్షణ సమయంలో సభ్యుల ద్వారా పాత బట్టలను డిజైనర్ లేస్‌తో తోరణాలు చేయించే కార్యక్రమాన్ని నిర్వహించగా అది సభ్యుల్లో అత్యంత ఉత్సాహాన్ని నింపింది. ఆరు రోజుల శిక్షణ చివర్లో సభ్యులు వారు నేర్చుకున్న విషయాలను, వారి అనుభవాలను తెలియజేశారు. వారికి ఏ ఏ విషయాల్లో తదుపరి శిక్షణ అవసరమో వివరించారు.

ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రిసోర్స్ పర్సన్లు పుస్తక నిర్వహణ, ఆడిటింగ్, స్వయం సహాయక సంఘాల ఆర్థిక నిర్వహణ, ఆరోగ్యం, పోషణ వంటి కీలక అంశాలపై లోతైన అవగాహన పొందారు. సంఘాల ఎదుగుదల, పారదర్శకత, సమన్వయం, ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడంలో ఈ శిక్షణ కీలక భూమిక పోషించింది.

ఇంతేకాకుండా, మహిళలు స్వయం సహాయ సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలను అలవర్చుకోవడం, ప్రభుత్వ పథకాల నుండి లబ్ధి పొందడం, సముదాయ అభివృద్ధిలో తమ పాత్రను మరింత బలోపేతం చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడానకి ఈ శిక్షణ తోడ్పడింది. ■

పరుషమైన మాటలే కాదు, పెదవి విప్పని మౌనం కూడా మనసును ముక్కలు చేయవచ్చు

# ఏపిమాస్ కార్యక్షేత్రాలలో ఘనంగా మహిళా దినోత్సవం!

**– భవాని, జాహ్నవి**

ఏపిమాస్ పట్టణ పోషణ పథకం బృందం మార్చి 6, 8 తేదీలలో హైదరాబద్ శివాజినగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ విశేష కార్యక్రమంలో 150 మందికి పైగా స్వయం సహాయ సంఘాల మహిళలు, మున్సిపల్ పారిశుధ్ధ్య మహిళా కార్మికులు పాల్గొన్నారు. ఆరోగ్య, విద్య, సామాజికాభివృద్ధి రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై, మహిళా సాధికారతను వేగవంతం చేయాల్సిన అవసరంపై చర్చించారు.

ఏపిమాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామలక్ష్మి గారు, డిపిఓ–యుసిడి (కర్వాన్ సర్కిల్) లలిత కుమారి గారు, సిడిపిఓ (ఐసిడిఎస్–గోల్కొండ) రేణుక గారు, డిసి (ఐసిడిఎస్) భరత్ గారు, ఎస్ఐ (షీ టీం) జయ కిషన్ గారు, యుపిహెచ్‌సి (కర్వాన్) డా. శ్రీకాంత్ గారు, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు (కర్వాన్) శశికళ గారు, శ్రీ గాయత్రి స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి గారు, పిఎం – వాష్ (ఏపిమాస్) కె. శ్రీనివాస్ గారు, పిసి (ఏపిమాస్) జి.శ్రీనివాస్ గారు, సిఓ – యుసిడి (మెహదీపట్నం సర్కిల్) ఈశ్వరి గారు, సిఓ – యుసిడి (కర్వాన్ సర్కిల్) రేణుక గారు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం, పోషణ, విద్య, మానసిక ఆరోగ్య పరిరక్షణ, భద్రత , ఆర్థిక సాధికారతపై విస్తృతంగా చర్చించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలకు వ్యాపార నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, నిర్ణయ సామర్థ్యాలను మెరుగుపరిచే ప్రణాళికలపై దృష్టి సారించారు. కార్యక్రమంలో ఆర్‌పీలు, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఏ ఎస్ హెచ్ ఏ (ఆషా)లు, ఆరోగ్య కార్యకర్తలు తమ అనుభవాలను పంచుకున్నారు.

పట్టణ పోషణ పథకం ప్రాజెక్ట్ మేనేజర్ భవాని గారు మాట్లాడుతూ “సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారు. మహిళల ఆరోగ్యం, భద్రత, సాధికారత కోసం పోషణ, నీరు, పారిశుధ్యం అంశాలకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవాలి” అని తెలిపారు. వాష్ ప్రాజెక్ట్ మేనేజర్ కె. శ్రీనివాస్ గారు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, నిరంతరం ప్రోత్సహించాలని సూచించారు.

శివాజినగర్–2 బస్తి నాయకుడు మల్లేష్ గారు మాట్లాడుతూ “ఏపిమాస్ సంస్థ మహిళల ఆరోగ్య పరిరక్షణ, సాధికారత కోసం తీసుకుంటున్న చర్యలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. మహిళలు, వారి కుటుంబాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు చేపట్టిన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం” అని అభిప్రాయపడ్డారు.

ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళల సాధికారత కోసం మల్టీ–సెక్టోరల్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసి, సమర్థవంతమైన చర్యలు వేగవంతం చేయాలనే ప్రతిజ్ఞను పునరుద్ఘాటించారు. ప్రతి మహిళ తన పూర్తి సామర్థ్యాన్ని సాధించగల సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## గుడిబండ, నల్లమడ మండలాలలో...

**– బి ఇ అనిల్ కుమార్**

మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా సందర్భంగా, అనంతపురం జిల్లా గుడిబండ మండలంలో మహిళా సంఘ సభ్యులకు ఏపిమాస్ నిర్వహణలోని ‘క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్టు’ సహకారంతో లైంగిక సమానత్వాన్ని గురించి, మహిళల, బాలికల హక్కుల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో 85 మంది మహిళలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ గుడిబండ

దేని ప్రత్యేకత దానిదే, అన్నిటికీ ఒకే కొలమానం కుదరదు; చెట్టెక్కలేదని సింహం పనికిమాలినదంటే ఎలా?




మండల టీం లీడర్ శ్రీమతి మీనాక్షి పాల్గొన్నారు. మహిళలకు అన్ని రంగాలలో సమానత్వం, గుర్తింపు, వారి సమస్య లకు తగిన న్యాయం జరగాలని, వీటిని సాధించాలంటే మహిళలందరు కలిసి కట్టుగా ఉండాలని ఆమె చెప్పారు. మహిళల ఆరోగ్యం పట్ల కూడా చర్చజరిగింది.

'క్లైమేట్ స్మార్ట్ విలేజ్' ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ గోపాలరాజు మాట్లాడుతూ, వ్యవసాయంలోని సమస్యలు, వాటికి పరిష్కారాలు, గ్రామాలలో పాటిస్తున్న లింగ భేదం, మహిళ లకు, బాలికలకు సమాన హక్కులు కల్పించడం గురించి అవగాహన కలిగించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు లైంగిక సమానత్వానికి సంబంధించిన ఆటలపోటీలు నిర్వహించారు. చిరుధాన్యాలను ప్రోత్సహించడంలో భాగంగా కొర్ర లడ్డు, చిరుధాన్యాలతో చేసిన యితర వంటకాలను వడ్డించారు.

**నల్లమడ మండలంలో** – జి.శ్రీనివాస్

నల్లమడ మండలంలో గ్రామసంఘ సభ్యులకు మహిళా దినోత్సవం సందర్భంగా లైంగిక సమానత్వం గురించి, సమాన హక్కుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో 70 మంది మహిళలు పాల్గొన్నారు.

## ధరణి ఎఫ్ పిఓలో ....

**కా**మారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ధరణి ఎఫ్ పి ఓ (రైతు ఉత్పత్తిదారుల సంస్థ) సభ్యులు 2025 మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మల్లుపేట్ గ్రామ పంచాయతి పరిధిలో పండుగ వాతావరణం తలపించేలా ఘనంగా జరుపుకున్నారు. పది పంచాయతీల నుండి దాదాపు 75 మంది మహిళా సభ్యులు, 20 మంది పురుషులు మొత్తం 95 మంది సభ్యులు హాజరైనారు.

ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం నినాదంగా ప్రకటించిన "కార్యాచరణను వేగవంతం చేయండి" అనే నినాదంపై వక్తలు సంభాషించారు. ధరణి ఎఫ్ పి ఓ వారు ఒక చక్కని ప్రణాళిక తయారుచేసుకొని ప్రణాళిక ప్రకారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. కేవలం ప్రసంగాలే కాకుండా, కార్యక్రమానికి హాజరైన మహిళా సభ్యుల అట పాటలతో సమావేశం కోలాహలంగా మారింది.

కార్యక్రమంలో మొదట అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉద్దేశం గురించి వివరించారు. ఆయా గ్రామాల నుండి వచ్చిన మహిళలు వారి అనుభవాలను పంచుకున్నారు. మహిళలు అన్ని రంగాలలో, ముఖ్యంగా... ఎఫ్ పి ఓల మార్కెటింగ్, వ్యాపారంలో మహిళల పాత్ర గురించి చర్చించారు. సంస్థల బలోపేతంలో మహిళల పాత్ర గురించి, లైంగిక సమానత్వం గురించి వివరించారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా బేయర్ – ఫార్మ్ రైస్ వన్ సంస్థ సీనియర్ ప్రతినిధి అనంత్ గారు, షర్మిల గారు, హరిత గారు, త్రిశాలి గారు , ధరణి సభ్యులు, బోర్డు సభ్యులు, గ్రామ సంఘం సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు , ఏపిమాస్ ప్రధాన కార్యాలయం నుండి శ్రీ శ్రీనివాస్ గారు, కామారెడ్డి సిబ్బంది కుమారి అమృతరాణి పాల్గొన్నారు. ■

**దుర్వినియోగం తీరని ద్రోహం , నీవు వేటిని వ్యర్థం చేస్తున్నావో అవి లేక కుమిలిపోతున్న వారెందరో !**

# ఆంధ్రప్రదేశ్‌లో మహిళా దినోత్సవ వరాల జల్లు!

**అం**తర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో ఎంవోయూలు కుదుర్చు కోవడంతో పాటు పలు పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి:

1. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగాల ద్వారా అవకాశాలు, స్వయం ఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌లను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. దీనికి సంబంధించి బ్రోచర్‌ను విడుదల చేసింది. మెప్మాలో 30 వేల మంది, రాపిడోలో 10 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించనున్నారు. 4 వేల మందికి స్వయం ఉపాధి పథకాల ద్వారా, 4 వేల మందికి కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా, 4 వేల మందికి పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హొటల్స్ స్థాపన ద్వారా, 2 వేల మందికి స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధారిత, మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్‌సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025–26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది.
2. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి 'శక్తి టీమ్స్'ను ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తాయి.
3. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు చేనేత రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును 60 లక్షల ఖరీదుతో అందిస్తుంది. దీని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసేందుకు సరిపడా నూలును ఉచితంగా పంపిణీ చేశారు.
4. 1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణతో పాటు మిషన్లు పంపిణీ చేయనున్నారు.
5. "మహిళలకు మహిళల కోసం మహిళల చేత" కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఉపయోగించుకుని లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.5.13 కోట్లకు విక్రయించారు. ఈ సందర్భంగా సాధించిన గిన్నిస్ రికార్డును ముఖ్యమంత్రికి అందజేశారు.
6. 7,471 మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు రుణం అందుతుంది.
7. 1.43 లక్షల మంది గ్రామీణ మహిళలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఉత్పాదక రుణాల పథకం కింద రూ.1,826.43 కోట్లు, స్త్రీ నిధి సంస్థ కింద రూ. 1,000 కోట్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు.
8. డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల విక్రయాలకు ఫ్లిప్‌కార్ట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు వ్యాపార శిక్షణ అందించడంపై క్యాటలిస్టు మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.
9. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వ్యవసాయ

ఆధారిత ఉత్పత్తులకు వ్యాల్యూ చైన్ అందించనుంది. అదే విధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్‌మెంట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

10. చిన్న తరహా హోటల్ వ్యాపారంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించడానికి గాటోస్ కేఫ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనకు ఉపయోగపడుతుంది.

11. సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హోమ్ ట్రయాంగిల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18,515 సర్వీస్ ప్రొవైడర్లకు ప్రయోజనం చేకూరుతుంది. నెలకు రూ.15,000 నుంచి రూ.35,000 వరకు నికర ఆదాయం వస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు, గృహోపకరణ మరమ్మతులు చేసే వారికి శిక్షణ కల్పిస్తారు.

12. రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా రాపిడోలో ఉన్న మహిళలకు సుమారు 30 వేల రూపాయల వరకు లబ్ధి చేకూరుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాలను మహిళా రైడర్లకు అందించింది. ఇందులో 760 ఈ–బైక్‌లు, 240 ఈ–ఆటోలు ఉన్నాయి.

13. నేచర్ అరకు కాఫీతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గ్లోబల్ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులు పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీ విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో 100 అరకు కాఫీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తారు. తద్వారా డ్వాక్రా మహిళలకు ఉపాధి లభిస్తుంది.

14. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అంగన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధి కలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది.

15. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

16. పీఎం – విశ్వకర్మ పథకం ద్వారా 1,000 మంది మహిళలకు ప్రభుత్వం రూ. 1 లక్ష వరకు రుణం మంజూరు చేసింది.

### ప్రసూతి సెలవులపై తొలగిన పరిమితి

**ఉ**ద్యోగుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు కాన్పుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రసూతి సెలవులు మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గతంలో ఇద్దరు పిల్లల వరకు మాత్రమే ప్రసూతి సెలవులు ఇచ్చేవారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దేశంలో జనాభా సమతుల్యతను కాపాడాల్సిన అవసరం ఉందని, యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను విడనాడి ఎక్కువ మంది పిల్లలను కనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

పాశ్చాత్య దేశాల్లో తక్కువ జననాల వల్ల వస్తున్న సమస్యలను గుర్తు చేస్తూ, పిల్లలను కనడం, వారిని పెంచడం

**తప్పు చేస్తానేమోననే కుశంక సృజనశీలతకు చేటు చేస్తుంది, ధైర్యంగా ముందడుగే దానికి మందు**

ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన అన్నారు. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధనను ప్రభుత్వం తొలగించింది.

తాజాగా, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవుల విషయంలో కూడా నిబంధనలను సడలించింది. ఈ నిర్ణయం ద్వారా, ప్రభుత్వ ఉద్యోగినులు ఎంత మంది పిల్లలను కన్నా వారికి జీతంతో కూడిన ప్రసూతి సెలవులు లభిస్తాయి.

## లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలు

**రా**నున్న ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా, ఎస్‌హెచ్‌జీలకు రూ.65వేల కోట్ల రుణాలు ఇప్పించడం ద్వారా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని వివరించారు.

ఇందుకోసం ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని, నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలనే లక్ష్యంతో పని చేయాలని చంద్రబాబు స్పష్టంచేశారు. దీనిని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తామని, భవిష్యత్తులో మహోద్యమంగా మారి మహిళా పారిశ్రామికవేత్తలు పెరుగుతారని అన్నారు.

మహిళా సాధికారతపై అసెంబ్లీలో చేపట్టిన స్వల్పకాలిక చర్చలో సీఎం ప్రసంగించారు. "టీడీపీని ఎన్టీఆర్ స్థాపించినప్పుడే మహిళల సాధికారత కార్యక్రమాలు మొదలయ్యాయి.

1983లో మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. నేను 1995లో విద్య, ఉపాధిలో 33శాతం రిజర్వేషన్ తీసుకొచ్చాను. ఇప్పుడు సభలో 21 మంది మహిళలు ఉన్నారు. వచ్చే ఎన్నికలనాటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగితే వారి సంఖ్య 70 నుంచి 75కు చేరుతుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు. ■

## విజయవాడలో తల్లిపాల బ్యాంకు

**న**వజాత శిశువులకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని సినీనటుడు మహేశ్‌బాబు సతీమణి నమ్రత అన్నారు. విజయవాడలోని ఆంధ్రా హాస్పిటల్స్‌లో ఆంధ్రా ఆస్పత్రి, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ సంయుక్తంగా రూ.37.24 కోట్లతో ఏర్పాటు చేసిన మదర్స్ మిల్క్ బ్యాంకును ఆమె ప్రారంభించారు.

అనంతరం నమ్రత మాట్లాడుతూ.. తల్లి పాలు తక్కువ ఉన్న వారికి, నెలలు నిండకుండా, బరువు తక్కువగా పుట్టిన వారికి ఈ మిల్క్ బ్యాంకు ద్వారా పాలు అందిస్తారని తెలిపారు. పాలు ఎక్కువగా ఉన్న దాతల నుంచి సేకరించి అనేక కారణాల వల్ల తల్లిపాలు అందని నవజాత శిశువులకు అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఏటా 7,200 మంది నవజాత శిశువులకు ఈ బ్యాంకు ద్వారా పాలు అందిస్తారన్నారు.

మదర్స్ మిల్క్‌బ్యాంకును ఏర్పాటు చేసిన రోటరీ, ఆంధ్ర హాస్పిటల్స్‌కు అభినందనలు తెలిపారు. ఎంతోమంది నవజాత శిశువులకు తల్లిపాలు అందించడం ద్వారా రాబోయే రోజుల్లో శిశువులకు అనారోగ్య సమస్యలు దూరంచేసే ప్రాజెక్టుగా ఇది నిలుస్తుందని చెప్పారు.

మహేశ్‌బాబు ఫౌండేషన్ ద్వారా గర్భాశయ కేన్సర్ నివారణకు వ్యాక్సిన్ వేయిస్తున్నామని ఆమె తెలిపారు. ఏటా 1,500 మందికి ఈ వ్యాక్సిన్ వేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం మహేశ్‌బాబు ఫౌండేషన్ సహకారంతో గుండె శస్త్రచికిత్సలు చేయించుకున్న పిల్లలతో ఆమె మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్ర హాస్పిటల్స్ అధినేత పీవీ రమణమూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ పీవీ రామారావు, డాక్టర్ కె.విక్రమ్, కార్డియాక్ట్ టీమ్ పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో ...) ■

# సేంద్రియ వ్యవసాయం వైపు రైతు అడుగులు

- చెరువు రాజశేఖరరెడ్డి

శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ, గుడిబండ మండలాలలో ఋతుపవనాల వైఫల్యం, అనూహ్యమైన వర్షపాతం, వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడం, శీతాకాలంలో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడం, సహజ వనరుల క్షీణత వంటి వాతావరణ పరిస్థితుల్లో మార్పులను గమనించవచ్చు. ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితులు వ్యవసాయంపై ప్రభావం చూపి, పంట దిగుబడి తగ్గి, రైతులకు ఆదాయం రాను రాను తీసికట్టుగా తయారవుతున్నది.మరోవైపు పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నాయి. రసాయన ఎరువులకు, పురుగు మందులకు, వ్యవసాయ కూలీలకు ,విత్తనానికి అయ్యే ఖర్చులు పెరిగి ఏటికేడాది వ్యవసాయం కష్టతరంగా, నష్టదాయకంగా మారిపోయింది. వీటినన్నింటిని అధిగమించి లాభాలు పొందాలంటే, పంటలు పండించాలంటే రైతులు అధిక ఖర్చులను తగ్గించుకోవాలి. ముఖ్యంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలి. రైతులు నేల స్వభావానికి, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలు పండించాలి.

ఈ విషయాలపై సరైన అవగాహనను పెంపొందించుకోవడంతోపాటు సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు పి జి ఎస్ సర్టిఫికేట్ ఆవశ్యకత, ఉపయోగాలు, సర్టిఫికేట్ పొందాలంటే రైతులు పాటించవలసిన పద్ధతులను గురించి నేరుగా తెలుసుకోవడంకోసం నల్లమాడ, గుడిబండ ఎఫ్ పి ఓల రైతులు అవగాహన పర్యటన జరిపారు. రెండు మండలాల నుండి 24 మంది రైతులు పాల్గొన్నారు.

. అవగాహన పర్యటనలో మొదటి రోజున రావివెంకట్రామ్‌పల్లిలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న శ్రీ సత్యనారాయణ రావు పొలానికి వెళ్ళి అక్కడ శ్రీ సత్యనారాయణ రావు తయారు చేసిన వివిధ రకాల కషాయాలు, ఒకే పొలంలో పండిస్తున్న వివిధ రకాల పండ్ల మొక్కలు, కూరగాయలు , ఆకుకూరలు వంటి సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతో పాటు ఆ రైతు మొదటి నుండి ఆచరిస్తున్న పద్ధతులు, పెట్టుబడి వ్యత్యాసం, దిగుబడులు, మార్కెటింగ్, భూమి యాజమాన్యం వంటి విషయాలు రైతులబృందం తెలుసుకున్నది. రైతులు తమకు సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన సందేహాలను కూడా అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణరావు పొలంలో మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని, చల్లదనాన్ని పర్యాటక బృందం ఆస్వాదించింది.

రెండవ రోజున పి జి ఎస్ సర్టిఫికేట్ పొందాలంటే రైతులు పాటించవలసిన పద్ధతులను, ఆ సర్టిఫికేట్ ఆవసరం, ఉపయోగాల గురించి సి ఎస్ ఎ సంస్థ సిబ్బంది తెలియజేశారు.

ఈ పర్యటన అనంతరం రైతులు వారి గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి తోటి రైతులకు సేంద్రియ వ్యవసాయం గురించి , అవగాహన పర్యటనలో తాము పొందిన అనుభవాల గురించి తోటి రైతులకు తెలియజేశారు. రెండు మండలాల నుంచి 50 మంది రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలన్న ఆసక్తి కనబరచారు. ■

## ఇంటి నిర్మాణానికి 5 లక్షలు

ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలంగాణా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గుడిసెలు లేకుండా పక్కా ఇళ్లు నిర్మిస్తున్నామన్నామని చెప్పుకొచ్చారు. సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు, రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు సాయం అందజేస్తామని తెలిపారు. లక్షన్నర లోపు ఆదాయం ఉన్న వారికి రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

చుట్టూ చూడగలిగినవారు కలలు కంటారు, తమ గుండె లోతులు చూడగలిగినవారు మేల్కొంటారు

# ప్రకృతి వ్యవసాయానికి దక్కిన ఉగాది పురస్కారం!

– వాసుదేవరెడ్డి

**భూ**మిని తల్లిలా భావించి, భూమిని నమ్ముకున్నవాడు ఎన్నటికీ చెడిపోడు అన్న నమ్మకంతో, తనకున్న నేలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ, తన అర్ధ ఎకరా మిరప తోటలో, ఎనిమిది నెలలు అయినా, యింకా కాపు తీస్తున్న ఈ రైతుకు ఉగాది పురస్కారం లభించింది. ఈ పురస్కారం ప్రకృతి వ్యవసాయ ఉద్యమంలో భాగస్వాములై, భూమితో మమేకమై, వ్యవసాయం చేస్తున్న కృషీవలులందరికీ దక్కిన గౌరవం, గుర్తింపు.



ఈ 70 వసంతాల కృషీవలుని పేరు శ్రీ ముతకాన జనార్ధనరెడ్డి. ఇతని తండ్రిపేరు అప్పల్లరెడ్డి. ఈయనది, అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, దుబ్బిగానిపల్లి పంచాయతీకి చెందిన ఎనుములవారిపల్లి గ్రామం. ఇతను తనకున్న 3 ఎకరాల పొలంలో, 50 సెంట్లలో 01.08.2024 తేదీన మిరప పంటను నాటారు.

అప్పటినుండి, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో, ఏపిమాస్ వారు అమలు చేస్తున్న 'రాయలసీమ వాటర్ ఇనీషియేటివ్ ప్రోగ్రామ్' ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సహకారంతో, రసాయన రహిత వ్యవసాయం చేస్తూ, 8 నెలలు అయినా, ఇంకనూ పంటను తీస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారు. ఇలా ఎక్కువ రోజులు పంట రావడానికి ముఖ్య కారణం ప్రకృతి వ్యవసాయ పద్దతులేనని శ్రీ జనార్ధనరెడ్డి చెబుతారు.

జీవామృతం, పంచగవ్య, నిమ్మ–కోడిగుడ్డు ద్రావణం వాడడం, చీడ–పీడలను బట్టి వామిలాకు కషాయం, వేప కషాయం మొదలగునవి వాడడం వలన, రసాయన ఎరువులు వాడకపోవడం వలన, భూమి పునరుత్తేజం చెంది, మంచి దిగుబడి వచ్చిందని, అదేవిధంగా, పంటకాలం పెరిగిందని ఆయన తెలిపారు.

శ్రీ జనార్ధనరెడ్డి పొలంలో రెండు సార్లు అనగా, 22.11.2024 న, 29.03.2025 న క్షేత్ర దినోత్సవాలు జరిపి రైతులకు, కార్యకర్తలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగింది.

ఇటీవల వ్యవసాయ శాఖ అధికారులు ఈ రైతు పొలాన్ని సందర్శించి, రైతుతో మాట్లాడి, అతనికి ప్రకృతి వ్యవసాయం పట్ల వున్న నిబద్ధతను గుర్తించి, జిల్లా స్థాయి ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారు. మార్చి నెల 30వ తేదీన రాయచోటిలో జరిగిన 'అన్నమయ్య జిల్లా ఉగాది పండుగ'లో శ్రీ జనార్ధన రెడ్డి పురస్కారాన్ని అందుకున్నారు.

ఈ రైతు, ప్రస్తుతం మిరప పంటతో పాటు, ప్లాస్టిక్ మల్చింగ్ లేకుండా టమాట సాగు చేస్తున్నాడు. ఐదు అంచెల వ్యవసాయ పద్ధతిలో పండ్లు కూరగాయల సాగు చేపట్టాడు.

ఈ క్షేత్రాన్ని, ప్రకృతి వ్యవసాయ ఉద్యమకారులు శ్రీ విజయరాం, మా పల్లె ట్రస్టీ శ్రీ నరసింహారెడ్డి, ఏపిమాస్ సి.ఇ.ఓ శ్రీ సి.ఎస్ రెడ్డి సందర్శించారు.

■

ఇతర ప్రాణులను ప్రేమించలేనంతకాలం నీ గుండెలోని ఒక అర బండబారినట్టే

# సివిల్ జడ్జ్‌గా మొట్టమొదటి గిరిజన మహిళ!

**టీ**నేజ్ అమ్మాయికి నల్లకోటు వేసినట్టు ఉన్న ఈ అమాయకపు అమ్మాయిని తదేకంగా మళ్ళీ మళ్ళీ చూడండి. ఈమె పేరు శ్రీపతి... చెన్నై నుండి 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరువన్నామలై దగ్గర జువ్వాది పర్వతశ్రేణుల మధ్య ఉన్న గిరిజన గూడెం వాళ్ళది. తండ్రి కాళిదాస్, తల్లి మల్లిక. కొండప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవాళ్ళు ... శ్రీపతి కి ఒక చెల్లెలు, ఒక తమ్ముడు ఉన్నారు.

పిల్లల చదువుకోసం ఆ కుటుంబం దగ్గరలోని 'అత్నావర్' అనే పల్లెకు వలస వచ్చింది. ఇక్కడా ప్రధానంగా పోడు వ్యవసాయమే... అయినా పిల్లలు చదువుకోడానికి మంచి స్కూల్ ఉందని సంతోషించారు. కాళిదాస్ టూరిస్ట్ ప్రదేశాల్లో హౌజ్ కీపింగ్ లాంటి పనులకు కుదురుకున్నాడు.



వాళ్ళది 'మలయలి' అనే అత్యంత వెనుకబడిన గిరిజన తెగ... ఆ తెగలో అమ్మాయిలను చదివించడం, బయటకు పంపడం పట్ల అనేక ఆంక్షలు ఉంటాయి. కాళిదాస్, మల్లిక దంపతులు వీటిని ఏమీ పట్టించుకోలేదు. శ్రీపతి చదువులో మెరుగుగా రాణిస్తూ.. అందరికంటే ముందు ఉండడం, ఉన్నత చదువులు చదువుతాను అని పట్టుబట్టడంతో ఆమెను తిరువణ్ణామలైలో "లా" కోర్సు చదివించారు.

బంధువుల ఒత్తిడి కారణంగా శ్రీపతికి వెంకట్రామన్ అనే యువకుడితో వివాహం జరిపించారు. పెళ్ళైనా శ్రీపతి చదువు మాత్రం ఆపలేదు. "డా॥ అంబేడ్కర్ లా విశ్వవిద్యాలయం" లో పీజీ చేసింది. వెంటనే జూనియర్ సివిల్ జడ్జ పరీక్షకు అప్లై చేసింది. అయితే పరీక్షకు అప్లై చేసేనాటికే తాను గర్భవతిని అని తెలిసింది. సరిగ్గా పరీక్ష తన డెలివరీ ఒకేసారి అయ్యేలాగా ఉందని ఆందోళన చెందింది. అయితే తల్లిదండ్రులు, తన ఫేవరెట్ టీచర్ మహాలక్ష్మి, భర్త వెంకట్రామన్ ధైర్యం చెప్పారు. "చదువు కోవడం పట్ల దృష్టి పెట్టు... అంతా మంచే జరుగుతుంద"ని సర్ది చెప్పారు.

శ్రీపతి తదేక దీక్షతో పరీక్షల కోసం పట్టుదలగా చదివింది. తల్లి మల్లిక అనుక్షణం శ్రీపతిని కనిపెట్టుకుని ఉంది. పరీక్ష రాయాల్సిన డేట్ వచ్చేసింది. డెలివరీకి వెళ్ళే ముందు కూడా పుస్తకాలు చదవడం వదలలేదు శ్రీపతి.

నవంబర్ 27 న శ్రీపతి చక్కటి పాపకు జన్మనిచ్చింది. నవంబర్ 29న పరీక్ష. రెండ్రోజుల బాలింత. పరీక్ష రాయల్సిన చోటు.. 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న చెన్నైలో... అయినా సరే పరీక్ష రాస్తానని పట్టుబట్టింది.

డాక్టర్లు వారించినా వినలేదు. తన శ్రమ వృధా కాకూడదని వేడుకుంది. తల్లిదండ్రులు, భర్త సహకారంతో పసిగుడ్డుతో ప్రయాణం చేసి పరీక్ష వ్రాసింది. సెలెక్ట్ అయ్యింది. టి ఎన్ పి ఎస్ సి లో ఇంటర్వ్యూకు అటెండ్ అయ్యింది. ఫిబ్రవరి 15, 2024 నాడు జూనియర్ సివిల్ జడ్జ్ గా, "మొట్టమొదటి గిరిజన మహిళగా" అపాయింట్మెంట్ ఆర్డర్ అందుకుంది...

అకుంఠిత దీక్షతో, ఎన్ని అవాంతరాలు ఎదురైనా ధైర్యంగా తట్టుకొని చదివి, విజయాన్ని అందుకున్న "ఈ బంగారు తల్లి శ్రీపతి విజయగాథ" ఆమెలాంటి వందల మందికి ఆదర్శం కావాలి.

■

# ‘ప్రకాశం’ డ్వామాలో అక్రమాలు: 14మందిపై చర్యలు

ప్రకాశం జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)లో అక్రమార్కులపై వేటు మొదలైంది. మొత్తం ఆ సంస్థ ప్రక్షాళన దిశగా ఉన్నతాధికారులు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఒకవైపు బదిలీల ప్రక్రియ నడుస్తుండగా, మరోవైపు గతంలో ఇష్టానుసారం అక్రమాలకు పాల్పడిన ఉద్యోగులపై చర్యలు ప్రారంభమయ్యాయి. 14మందిపై వేటు పడింది. పలు ఆరోపణల నేపథ్యంలో పూర్వపు పీడీ శీనారెడ్డి అక్రమాలపై త్రిసభ్య కమిటీ విచారణ చేసి నివేదికను కలెక్టర్‌కు అందజేసింది. దాని ప్రకారం ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నారు. కమిటీ నివేదిక ఆధారంగా మరోసారి డ్వామాపై సమగ్ర విచారణ చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలతో మొత్తం 14 మందిపై చర్యలు తీసుకుంటూ పీడీ జోసఫ్‌కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. అందులో జడ్పీ నుంచి డిప్యుటేషన్‌పై డ్వామాలో పని చేస్తున్న ఒకరిని తిరిగి ఆ శాఖకు సరెండర్ చేశారు. నలుగురు కంప్యూటర్ ఆపరేటర్ల డిప్యుటేషన్ల రద్దు, ఒక టెక్నికల్ అసిస్టెంట్ సర్వీసు నుంచి తొలగింపు, నలుగురికి నగదు రికవరీలు పెట్టారు.

త్రిపురాంతకం మండలంలో 11వ విడత సోషల్ ఆడిట్ అవకతవకలకు సంబంధించి కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శాఖాపరంగా మరోసారి సమగ్ర విచారణకు నిర్ణయించారు. అందులో 10మంది సిబ్బంది ఉన్నారు. అలా మొత్తంగా 24 మందిపై చర్యలకు నిర్ణయించారు.

**శీనారెడ్డిపై చర్యలకు సిఫార్సు**

గత ఐదేళ్లలో దాదాపు నాలుగున్నరేళ్లు డ్వామా పీడీగా శీనారెడ్డి పని చేశారు. శీనారెడ్డి పని చేసిన కాలంలో డ్వామాలో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు, అవకతవకలు చోటు చేసుకున్నాయన్న ఫిర్యాదులతో విచారణకు ప్రస్తుత ప్రభుత్వం ఆదేశించింది. ఆ మేరకు సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు నేతృత్వంలో త్రిసభ్య కమిటీని కలెక్టర్ అన్సారియా నియమించారు. ఆ కమిటీ డిసెంబరు, జనవరి నెలల్లో విచారణ నిర్వహించింది. నివేదికను జనవరి ఆఖరులో కలెక్టర్‌కు అందించింది. దానిని పరిశీలించిన కలెక్టర్.. అవినీతి, అక్రమాలు జరిగాయని, శీనారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.

అదేసమయంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పలువురు డ్వామా జిల్లా కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న సిబ్బంది పేర్లను కమిటీ ప్రస్తావించింది. వారిపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రస్తుత డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆయన పలువురిపై వేటు వేశారు.



డ్వామా పీడీగా శీనారెడ్డి పని చేసిన సమయంలో జడ్పీ నుంచి డ్వామాకు డిప్యుటేషన్‌పై వచ్చి, తొలుత విజిలెన్స్ సూపరింటెండెంట్‌గా అనంతరం ఒంగోలు క్లస్టర్ ఇన్‌చార్జి ఏపీడీగా పని చేస్తున్న పి.వెంకటస్వామి డిప్యుటేషన్ రద్దు చేసి తిరిగి జడ్పీకి పంపించారు.

డ్వామా జిల్లా కార్యాలయంలో పని చేస్తూ పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న సాధనాల సురేష్, దాసరి సురేష్, ఏపీవో నాగేశ్వరరావు, ఈసీ ప్రవీణ్‌కుమార్‌ల డిప్యుటేషన్లను

రద్దు చేశారు. విధులకు హాజరు కాకుండానే జీతాలు డ్రా చేసినట్లు తేలడంతో డ్వామా కార్యాలయంలోని టెక్నికల్ అసిస్టెంట్ తోట నవీన్‌ను సర్వీసు నుంచి తొలగించారు.

కనిగిరి ఏపీడీ ఆఫీసులోని కంప్యూటర్ ఆపరేటర్‌ను మరో క్లస్టర్‌కు, డ్వామా కార్యాలయంలోని ఆఫీసు సబార్డినేటర్‌ను మరో సెక్షన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. టంగుటూరు మండల ఈసీ దివికుమార్, వైపాలెం మండలంలోని టీఏలు వి.లక్ష్మయ్య, జి.శివరామరెడ్డి, పెద్దారవీడు మండలం టీఏ ప్రవీణ్‌కుమార్‌ల నుంచి నగదు రికవరీకి ఆదేశించారు.

తిపురాంతకం మండలంలో 2019లో జరిగిన 11వ విడత సోషల్ ఆడిట్‌లో సుమారు రూ.3 కోట్ల మేర అవినీతి జరిగినట్లు గుర్తించారు. 10 మంది సిబ్బందిని సస్పెండ్ చేసి కొద్దిరోజులకు తిరిగి అక్కడే పోస్టింగ్‌లు ఇచ్చారు. ఆ విషయాన్ని లోకేశ్వరరావు కమిటీ ప్రశ్నించింది. దీంతో సదరు వ్యవహారంపై మరోసారి శాఖాపరమైన విచారణ చేపట్టాలని భావించారు. జిల్లా విజిలెన్స్ అధికారి, నాణ్యత నియంత్రణ విభాగాధికారి, మార్కాపురం ఏపీడీలతో కూడిన త్రిసభ్య కమిటీని నియమించారు.

ఒంగోలు సీఎల్ఆర్‌సీ పరిధిలో రూ.10లక్షలను ఆఫీసు అటెండర్ చల్లా శేషారావు చెక్కులపై ఫోర్జరీ సంతకాలతో డ్రా చేసిన వ్యవహారంలో సరైన చర్యలను నాటి పీడీ శీనారెడ్డి తీసుకోకుండా అతనిని సస్పెండ్ చేసి ఆ వెంటనే డబ్బు రికవరీ చేశారంటూ పోస్టింగ్ ఇచ్చారు. ఆ విచారణ తీరును కమిటీ ప్రశ్నించింది. దీంతో ఈ ఘటనపై ప్రస్తుత డ్వామా ఏపీడీ వందర్‌మెన్‌ను విచారణ చేయాలని ప్రస్తుత పీడీ సూచించారు.

**సహకార సంస్థల్లో అక్రమాలపై అసెంబ్లీలో ప్రస్తావన**

గత ఐదేళ్ళలో ఆంధ్రప్రదేశ్‌లో డీసీసీబీలతోపాటు అప్కాబ్ నుంచి పీఏసీఎస్‌ల వరకు భారీగా అక్రమాలు, అవినీతి జరిగాయని పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ధ్వజమెత్తారు. ఆ సందర్భంగా ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో పెద్దఎత్తున దోపిడీ జరిగిందని, ప్రభుత్వ పథకాల పేరుతో రైతుల ధనాన్ని దోచుకున్నారని గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. అక్రమాలపై కలెక్టర్ ప్రభుత్వానికి పంపిన నివేదికను ఉటంకిస్తూ చర్యలకు డిమాండ్ చేశారు.

మార్చి 17న అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, పీఏసీఎస్‌లు, అప్కాబ్ వంటి సహకార సంస్థలలో గతంలో జరిగిన అవినీతి, అక్రమాలపై చర్చ సాగింది. పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్రతోపాటు ఇతర జిల్లాల ఎమ్మెల్యేలు బి.రామాంజనేయులు, కూన రవికుమార్, యార్లగడ్డ వెంకట్రావు, బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు ఈ చర్చలో పాల్గొన్నారు. అందరూ తమ తమ ప్రాంతాల్లో జరిగిన అక్రమాలను సభలో ఏకరువు పెట్టారు.

ఆ సందర్భంగా గుంటూరు డీసీసీబీతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని సహకార సంస్థల్లో అక్రమాలపై పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడారు. ప్రత్యేకంగా ప్రకాశం జిల్లా కేంద్ర బ్యాంకు అంశాలపై మాట్లాడారు. పీడీసీసీ బ్యాంకులో సుమారు రూ.11కోట్ల మేర పాల వెల్లువ రుణాలు ఇచ్చారన్న నరేంద్ర.. అమూల్ సంస్థ సేవ కోసం ఈ తరహా రుణాలు ఇవ్వగా వాటిని బినామీలు బొక్కేశారన్నారు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి జమకాలేదని దీనికి నాటి ఉన్నతాధికారులు, అధికార పార్టీ నాయకులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బ్యాంకులో జరిగిన అక్రమాలపై ఇటీవల కలెక్టర్ అన్సారియా ప్రభుత్వానికి నివేదిక పంపారన్నారు. అందులో పాలవెల్లువ రుణాలతోపాటు రూ.20 కోట్లు, ఫిష్ ఆంధ్ర, వ్యవసాయ యంత్ర పరికరాల పేరుతో భారీగా నిబంధనలకు విరుద్ధంగా రైతుల డబ్బును రుణాలుగా ఇచ్చి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆప్కాబ్ ఎండీ నుంచి జిల్లా బ్యాంకు, పీఏసీఎస్ సెక్రటరీల వరకు అందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తం అంశంపై సహకారశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు సమాధానం ఇస్తూ.. పీడీసీసీబీలో అక్రమాలపై చర్యలకు కలెక్టర్‌ను ఆదేశించామన్నారు.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)

■

భయంతో ఎక్కడికని పారిపోతావ్ ? ఆ భయం వున్నదే నీ గుండెలో !

# మహిళా సమాఖ్య ఎన్నికల్లో అవకతవకలు

ప్రకాశం జిల్లా మహిళా సమాఖ్య ఎన్నికల్లో అధికారుల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఎన్నికలను పూర్తిగా సహకార చట్టం పరిధిలోనే అధికారులు నిర్వహించాల్సి ఉంది. కొత్తగా ఎన్నికలు నిర్వహిస్తే ఉన్న కార్యవర్గ సభ్యుల్లో సగం మంది పాతవారికి, మూడొంతులు కొత్త వారికి కార్యవర్గంలో అవకాశం కల్పించాలి. ఇక్కడ జరిగే ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిని ఇతర జిల్లాకు చెందిన సమాఖ్య నుంచి నియమించాలి. కానీ ఈ నిబంధనలను పాటించకుండా అధికారులు ఇదే జిల్లాకే చెందిన రాచర్ల వెలుగు ఏపీఎం రమేష్‌ను ఎన్నికల అధికారిగా నియమించారు. జిల్లా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకునేందుకు జిల్లాలోని 38 మండలాల సమాఖ్య అధ్యక్షులు ఓటుహక్కు కలిగి ఉంటారు.

కానీ ఈనెల 12న వెలుగు అధికారులు నిర్వహించిన ఎన్నికల్లో మండల సమాఖ్య అధ్యక్షులు కొంతమంది రాక పోయినా వారి స్థానంలో బినామీలతో ఓట్లు వేయించారు. తాము అనుకున్న వారినే నూతన కార్యవర్గంలో ఎన్నిక చేసేందుకు, ఎన్నిక ఏకగ్రీవమయ్యేందుకు అధికారులు ప్రయత్నించారు. కానీ పలువురు మండలసమాఖ్య అధ్యక్షులు అధికారుల తీరును ప్రశ్నిస్తూ నిలదీశారు. అయినప్పటికీ ఎన్నికల్లో టంగుటూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు గడ్డం కవిత గెలుపొందినట్లు ప్రకటించారు. కొందరు రాకపోయినా ఓటు వేశారు.జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా గడ్డం కవిత గెలుపొందటానికి వెలుగు అధికారులు సంపూర్ణ సహకారం అందించారు. కొన్ని మండలాలకు చెందిన సమాఖ్య అధ్యక్షులు ఎన్నికలకు హాజరు కాకపోయినా వారి స్థానంలో బినామీలను పెట్టి ఆమెకు ఓట్లు వేయించారు.

ఈ విషయం రెండు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది. హెచ్ఎంపాడు మండల సమాఖ్య అధ్యక్షురాలు మరియమ్మ, కనిగిరి మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, పుల్లలచెరువుకు చెందిన సంతోషమ్మ కార్యక్రమానికి హాజరు కాలేదు. కానీ ఈనెల 12వ తేదీ జరిగిన ఎన్నికల్లో ఈ ముగ్గురు ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ విషయం ఆయా మండలాల అధ్యక్షుల ద్వారా తెలియడంతో వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇదేవిధంగా ఇంకా పలు మండలాలకు చెందిన మహిళా సమాఖ్య అధ్యక్షులు రాకపోయినా బినామీలతోనే ఓట్లు వేయించినట్లు అనుమానిస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపడితే జిల్లా సమాఖ్య ఎన్నికల్లో వెలుగు అధికారులు చేసిన అక్రమాలు మరిన్ని వెలుగుచూసే అవకాశం ఉందని పొదుపు సంఘాల మహిళలు అంటున్నారు. ఈనెల 12న జరిగిన జిల్లా మహిళా సమాఖ్య ఎన్నికల్లో అధికారుల తీరును తప్పుబట్టి ఎక్కువమంది మహిళలు ఎన్నికల కార్యక్రమాన్ని బహిష్కరించి బయటకు వచ్చేశారు. అయినా అధికారులు పూర్తిస్థాయి కార్యవర్గం ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించేశారు. ఈ తతంగం మొత్తాన్ని పరిశీలిస్తే ఎన్నికల విధుల్లో ఉన్న వెలుగు అధికారులు మహిళల్ని తప్పుదారి పట్టించి, అక్రమ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించినట్లు తేటతెల్లమవుతోంది.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో) ■

## పొలం పనులన్నీ చేసే మల్టీపర్పస్ రోబో!

ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన రిటైర్డ్ మెకానికల్ ఇంజనీర్ జి.కోటేశ్వరరావు... కొనకనమిట్ల మండలం చినారికట్లలో 50ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. రాళ్ల నేలలోనే వివిధ రకాల పంటలు పండిస్తున్నారు. తనకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించుకునే దిశలో మల్టీపర్పస్ రోబోను తయారుచేశారు. దున్నడం, విత్తనాలు వెదజల్లడం, కలుపు తీయడం, కోత పనులతో పాటు రెండు బ్లోయర్‌లను ఉపయోగించి పురుగు మందులను పిచికారీ చేయడానికి రూపొందించారు. రిమోట్ సాయంతో ఈ పనులన్నీ చేయవచ్చు. ఈ పరికరాన్ని అటు సౌరశక్తి, ఇటు ఇంధనంతోనూ పనిచేసేలా రూ.3 లక్షల వ్యయంతో రూపొందించారు. ఏ ఐ సాంకేతికతనూ జోడించి రిమోట్ అవసరం లేకుండా తనంతట తానే అన్ని పనులు స్వయంగా చేసేలా తీర్చిదిద్దనున్నట్లు కోటేశ్వరరావు తెలిపారు. ■

తలిదండ్రులు తమ పిల్లలకోసం ఏమేమో చేస్తారు, ఒక్కటి తప్ప ; అదే వారిని వారిగా ఎదగనివ్వడం

# తెలంగాణాలో చేనేతల రుణాల మాఫీ

తెలంగాణాలో చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు అందించింది. గతంలో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత రుణాలకు సంబంధించి గతంలోనే సీఎం హామీ ఇవ్వగా తాజాగా రుణమాఫీకి సంబంధించి రూ.33కోట్లను విడుదల చేస్తూ ఇటీవల జీవో తీసుకొచ్చింది. దాంతో చేనేత కార్మికుల ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది. మార్చి 9న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో నేతన్నల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**రూ.లక్ష లోపు రుణ మాఫీ..**

చేనేత రుణమాఫీలో భాగంగా రూ.లక్ష రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. కార్మికులు వ్యక్తిగతంగా, సొసైటీల ద్వారా రుణాలు పొందగా, కేవలం వ్యక్తిగతంగా తీసుకున్న రుణాలను మాత్రమే ప్రభుత్వం మాఫీ చేయనుంది.

గత ప్రభుత్వ హయాంలో 2017మార్చి లోపు ఉన్న రుణాలు మాఫీ కాగా.. ప్రస్తుతం 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు తీసుకున్న రుణాలు మాఫీ కానున్నాయి. కార్మికుడికి వ్యక్తిగతంగా ఎంత రుణం ఉన్నా రూ.లక్ష వరకు మాఫీ కానుంది. మాఫీ కసరత్తును ప్రభుత్వం మూడు నెలల క్రితమే ప్రారంభించింది. గత ఏడాది సెప్టెంబరు 9న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. సీఎం ఆదేశాలతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. గత డిసెంబరులో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి చేనేత రుణాలకు సంబంధించిన వివరాలను తెప్పించుకున్నారు. జిల్లాలవారీగా చేనేత కార్మికులు తీసుకున్న రుణాలు ఎంత? లబ్ధికి ఎంత మంది అర్హులన్న వివరాలను ఉన్నతాధికారులు సేకరించారు. తక్కువ మొత్తంలోనే రుణాలు ఉండడంతో మాఫీ అమలుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. లక్ష వరకే మాఫీ చేస్తుండడం తో ఆ పైబడి ఉన్న రుణాన్ని వారు చెల్లించాల్సి ఉంటుంది..

**రుణమాఫీపై హర్షం**

చేనేత రుణమాఫీ నిర్ణయంపై చేనేత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో 2010 నుంచి 2017 మార్చి వరకు తీసుకున్న చేనేత రుణాలను మాఫీ చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి రాగానే చేనేత రుణాలను మాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి అప్పట్లో హామీ ఇచ్చారు. దాంతో 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో ఏళ్ల నుంచి ఎదురు చూపులకు తెరపడినట్టయింది. 2017 ఏప్రిల్ 1 తర్వాత రుణాలు తీసుకున్న వారిలో కొంతమంది తిరిగి చెల్లించారు. తమకు రుణమాఫీ వర్తిస్తుందో లేదోనని, అనవసరంగా చెల్లించామన్న భావనలో ఉండిపోయారు. దీంతో ప్రభుత్వం తిరిగి చెల్లించినవారికి సైతం రుణమాఫీ వర్తింపచేస్తామని ప్రకటించడం విశేషం. ■

**సంఘటితం ద్వారానే రైతులకు లాభాలు**

మహాగాం గ్రామంలో కుర్మ సంఘంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మరియు కేంద్ర వ్యవసాయశాఖ సహకారంతో ఏర్పాటైన కుబీర్ మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పిఓ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మహిళా అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జజూన మురళి మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఉండి రైతులకు కావాల్సిన అన్ని రకాల అవసరాలను తీర్చేందుకు రైతు సంస్థ తోడ్పడుతుంది. రైతులు పండించిన పంటకు నేరుగా అమ్మకాలు చేయవచ్చు అన్నాడు. ప్రతి ఒక్కరూ రైతు సంఘంలో చేరి రైతు కుటుంబ ఆదాయం రెట్టింపు చేయాలని తెలియజేశారు. మహిళా అభివృద్ధి సంస్థ జిల్లా సమన్వయ కర్త యం.ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీరు పారిశుధ్యం మరియు పరిశుభ్రత వాష్ శుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. యం ఐ ఎస్ ఆదిత్య ఎఫ్ పి సి ఎల్ సిఈఓ శ్రీనివాస్ అకౌంటెంట్ నాగలక్ష్మి బండారి శంకర్ చంద్రే లక్ష్మణ్ తోట శంకర్ శంకర్ నాగేష్, సాయినాథ్, రైతులు పాల్గొన్నారు. ■

పుట్టిన రోజు గొప్పదే, కాని ఎందుకు పుట్టామో తెలుసుకోగలిగితే ఆరోజు అంతకంటె గొప్పది

# తెలంగాణాలో మహిళలకు ఆహారశుద్ధి పరిశ్రమలు

మహిళాశక్తి పథకం కింద తెలంగాణలో భారీఎత్తున ఆహారశుద్ధి యూనిట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్వయం సహాయక సంఘాల ద్వారా రానున్న మూడేళ్లలో 2,500 పరిశ్రమల ఏర్పాటుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ప్రతిపాదనలు రూపొందించింది. హైదరాబాద్ శివారులోని ఇక్రిశాట్ సంస్థ దీనికి సాంకేతిక సహకారం అందించనుంది. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఒప్పందం కుదుర్చుకోనుంది. అందులో భాగంగా జిల్లాల వారీగా అందుబాటులో ఉన్న పంట ఉత్పత్తులను గుర్తించి, స్థానిక మహిళా సంఘాల ద్వారా వాటి శుద్ధి కోసం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంది.

**ఏయే జిల్లాల్లో... ఏయే పరిశ్రమలంటే**

వరంగల్‌లో మిర్చి, పసుపు ; మెదక్‌లో శనగలు, సీతాఫలాలు, ఉల్లిగడ్డ ; మహబూబ్‌నగర్‌లో తృణధాన్యాలు, సీతాఫలాలు; నిజామాబాద్‌లలో పసుపు, మొక్కజొన్న; వికారాబాద్‌లో తృణధాన్యాలు, కూరగాయలు; భద్రాద్రి-కొత్తగూడెంలో మిర్చి, జీడిపప్పు; సూర్యాపేటలో కూరగాయలు, పాలు; కరీంనగర్‌లో కూరగాయలు; జోగులాంబ-గద్వాలలో వేరుసెనగ; మహబూబాబాద్‌లో మిర్చి, పండ్లు; హనుమకొండలో పప్పులు, తృణధాన్యాలు; ములుగులో మిర్చి; సిద్దిపేటలో కూరగాయలు, మొక్కజొన్న, పండ్లు; కుమురంభీం ఆసిఫాబాద్‌లో పప్పుధాన్యాలు; పెద్దపల్లిలో కూరగాయలు; నల్గొండలో బత్తాయి; మేడ్చల్-మల్కాజిగిరిలో ద్రాక్ష; యాదాద్రి-భువనగిరిలో పాడి ఉత్పత్తులు; జయశంకర్-భూపాలపల్లిలో కూరగాయలు; జగిత్యాలలో మామిడి; రంగారెడ్డిలో పండ్లు, కూరగాయలు; ఖమ్మంలో మిర్చి, పండ్లు, కూరగాయలు; సిరిసిల్లలో చేపలు; కామారెడ్డిలో మొక్కజొన్న, చెరకు; నాగర్‌కర్నూల్‌లో మామిడి, వేరుసెనగ; నారాయణపేటలో సేంద్రియ పప్పు; మంచిర్యాలలో కూరగాయలు, పండ్లు; ఆదిలాబాద్‌లో సోయాబీన్, సీతాఫలాలు, కూరగాయలు; వనపర్తిలో వేరుసెనగ; జనగామలో బంగాళాదుంప; సంగారెడ్డిలో అల్లం శుద్ధి యూనిట్లకు ప్రతిపాదించారు.

**బ్రాండ్ ఖరారుకు కసరత్తు**

ఆహారశుద్ధి పరిశ్రమలకు మార్గనిర్దేశం చేసేందుకు వీలుగా ఇక్రిశాట్‌కు ఇందులో భాగస్వామ్యం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ సంస్థతో సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ సంప్రదింపులు జరిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటారు.

ఒప్పందంలో భాగంగా శుద్ధి విధానాలు, యంత్రాల వినియోగం, పరిశ్రమల నిర్వహణపై సంఘాల సభ్యులకు శిక్షణ ఇస్తారు. పంట ఉత్పత్తుల కొనుగోళ్లు, ఎగుమతులకు అవసరమైన సహకారం అందించనున్నారు. వీటి ఏర్పాటుకు ప్రభుత్వం బ్యాంకు రుణాల సదుపాయం కల్పించనుంది. పరిశ్రమల స్థాపన అనంతరం.. ఆయా ప్రాంతాల చారిత్రక నేపథ్యం, పర్యాటక స్థలాలు తదితరాల ప్రాతిపదికన వీటికి బ్రాండ్‌ను ఖరారు చేయనున్నారు.

**సొంత పొదుపు నిధులతోనే...**

ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు జాతీయ ఫుడ్ ప్రాసెసింగ్ మిషన్, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల వ్యవస్థీకరణ పథకం తదితరాలు తోడ్పాటు అందిస్తున్నాయి. వీటికి సబ్సిడీ ఉన్నా బ్యాంకు రుణాలతో ముడిపడి ఉన్నందున... ప్రస్తుతం మహిళా సంఘాలకు పొదుపు నిధులతో సొంతంగా పరిశ్రమలను స్థాపించేలా సెర్ప్ ప్రణాళిక రూపొందించింది. అనంతర కాలంలో భారత చిరుధాన్యాల నిర్వహణ సంస్థ(ఐఐఎంఆర్), జాతీయ గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు (నాబార్డు) తదితర సంస్థల తోనూ ఒప్పందాలు చేసుకొని మరిన్ని పరిశ్రమలను స్థాపించాలని భావిస్తోంది.

– ఈనాడు సౌజన్యంతో

■

నీకు ఎందుకూ ఉపయోగపడని వారితో వ్యవహరించే తీరు నీ వ్యక్తిత్వానికి ఒక కొలమానం

# ఆరు నెలల్లో టమాట ప్రాసెసింగ్ యూనిట్లు

**ఆరు** నెలల్లో ఇంటిగ్రేటెడ్ టమాట ప్రాసెసింగ్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. పత్తికొండ మండలం కోతిరాళ్ళ పంచాయతీ వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 'ఇంటిగ్రేటెడ్ టమాట ప్రాసెసింగ్ యూనిట్' కు మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుతో కలిసి భూమి పూజ నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టమాట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కర్నూలు ఎంపీ, పత్తికొండ ఎంఎల్ఏలు ఇటీవల ముఖ్యమంత్రిని కోరగా, వెంటనే అందుకు సంబంధించిన పనులు చేయాలని సీఎం ఆదేశించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు కొరకు నిధులు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లాలో పత్తికొండ ప్రాంతంలో టమాట పంట సాగు చాలా ఎక్కువగా ఉంటుందన్నారు.

ఈ యూనిట్ ఏర్పడిన తర్వాత టమాటాలు రోడ్ల మీద పడేసే పరిస్థితి ఎక్కడా ఉండదన్నారు. రానున్న రోజుల్లో ప్రైవేట్ వ్యక్తులు కూడా చాలామంది ఈ యూనిట్‌లు పెట్టేందుకు ముందుకు వస్తారన్నారు. అదే విధంగా తుగ్గలి, దేవనకొండ, కృష్ణగిరి, ఆదోని, గొనేగండ్ల, ఆస్పరి, ఆలూరు ప్రాంతాల వారికి ఈ యూనిట్ చాలా ఉపయోగపడే అవకాశం ఉంటుందన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకి సంబంధించి కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రాయితీలు ఇస్తుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ అంశంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించిన సమయంలో ఈ 5 ఏళ్లలో 30 వేల కోట్ల పెట్టుబడులు ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ద్వారా రావాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, టార్గెట్ పెట్టుకొని కష్టపడుతున్నట్లు చెప్పారు. వలసలు నివారించి పెద్ద ఎత్తున



ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో చాలా మేరకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయని అన్నారు. ■

## గుంతకల్లులో ఏపిమాస్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం

**గుం**తకల్లు మునిసిపాలిటీలో ఏపిమాస్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ నీటి యొక్క ప్రాముఖ్యతని తెలియ జేస్తూ నీరు మనిషి మనుగడకీ ప్రాణ ఆధారం నీటిని వృధా చేయకూడదు. తాగే నీరు పరిశుభ్రం అయి నీరు తాగాలి. కాచి చల్లర్చిన నీరు లేదా మన ఇండ్లలో ఫిల్టర్‌లు అమర్చుకోవాలి.

మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంది. పరిసరాలను పరిశుభ్రంగా పాటించాలి. మరుగు దొడ్లు అందరూ వినియోగించుకోవాలి. బాత్ రూం శుభ్రంగా ఉంచు కోవాలి, హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకోవాలి. ఈ అంశాలు ప్రతి ఎస్ఎల్ఎఫ్ & ఎస్‌హెచ్‌జి మీటింగ్‌లలో ఆరోగ్య అలవాట్లు పాటించాలని తెలిపారు. సమావేశంలో అజెండా పాయింట్ లాగా పెట్టుకొని సభ్యులకు వాష్ అలవాట్లను పాటించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం కిరణ్, ఆర్పీలు పాల్గొన్నారు. ■

నీవు ఎంచుకున్న మార్గాలు ... ఆ దారులవెంట నీ నడక తీరు ... జీవితం అంటే ఇదే !

# జాఫ్రా సాగుతో గిరిజన రైతులకు సిరులు

**జా**ఫ్రా (అనోటా) సాగు గిరిజన రైతులకు సిరులు కురిపిస్తోంది. స్వల్ప పెట్టుబడితో అధిక ఆదాయం తీసుకొస్తున్నది. గిరిజన ప్రాంతంలో రైతులు సాగు చేసే జాఫ్రాకు 'ఏ' గ్రేడ్ లభిస్తున్నట్టు శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. ఔషధ గుణాలు, అధిక పోషకాలు కలిగిన జాఫ్రాకు జాతీయ, ప్రాంతీయ మార్కెట్‌లో మంచి ధర లభిస్తున్నది. ఈ ఏడాది జాఫ్రా గింజలను ప్రైవేటు వర్తకులు రికార్డు స్థాయిలో రూ.290 ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం పెరుగుతుండడంతో రానున్న రోజుల్లో జాఫ్రాకు మంచి డిమాండ్ ఉంటుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.



దక్షిణ భారతదేశంలో జాఫ్రా (అనోటా) సాగుకు అల్లూరి సీతారామ రాజు జిల్లా అత్యంత అనుకూలమని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు 26 ఏళ్ల క్రితం ప్రయోగాత్మకంగా గుర్తించారు. మెట్ట, పోడు భూముల్లో వర్షాధారంపై గంజాయికి ప్రత్యామ్నాయంగా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందేందుకు జాఫ్రా సాగు అత్యంత అనుకూలం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

గిరిజనులు చాలా ఏళ్లగా పంట పొలాల గట్లలో జాఫ్రాను సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందుతున్నారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన జాఫ్రా మానవుల ఆరోగ్యానికి మేలు చేస్తుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు డిమాండ్ పెరగడంతో సహజసిద్ధ రంగును అందిస్తున్న జాఫ్రా గింజలకు కూడా ఆదరణ పెరిగింది.

జాఫ్రాకి ప్రాంతీయ మార్కెట్‌లో కిలోకి రూ.290 గరిష్ఠ ధర లభిస్తుండగా, అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.300–340 ధర లభిస్తోంది. గిరిజన ప్రజలకు దీర్ఘకాల ఆదాయం సమకూర్చడంతో పాటు మానవుల ఆరోగ్యానికి మేలుచేసే జాఫ్రా సాగు విస్తీర్ణం పెంపొందించేందుకు శాస్త్రవేత్తలు, అధికారులు కృషి చేస్తున్నారు.

**స్వల్ప పెట్టుబడి.. అధిక ఆదాయం**

జాఫ్రా మొక్కలు నాటిన మూడో ఏట నుంచి కాపుకొస్తాయి. మొదటి ఏడాది మొక్కలు, గోతులు తీయడం, ఎరువులు, పొలం చుట్టూ కంచె వేయడానికి ఎకరానికి రూ.12 వేల వరకూ ఖర్చు అవుతుంది. రెండు, మూడు సంవత్సరాల్లో ఎరువుల కోసం మూడు, నాలుగు వేల రూపాయల ఖర్చు అవుతుంది. నాలుగో ఏడాది నుంచి కాపుకొస్తాయి. నాలుగు, ఐదు సంవత్సరాల్లో కాపు కొద్దిగానే వుంటుంది. ఆరో ఏట నుంచి దిగుబడి బాగా పెరుగుతుంది. గరిష్ఠంగా 18 ఏళ్లకు పైగా పంట దిగుబడి వస్తుంది. ఏటా ప్రతి మొక్క నుంచి రెండు కిలోల వరకు జాఫ్రా దిగుబడి వస్తుంది. ఖర్చులు పోనూ ఏటా ఎకరానికి నికరంగా రూ.2.5 లక్షల ఆదాయం వస్తుంది.

**జాఫ్రాలో ఔషధ గుణాలు**

జాఫ్రాలో అత్యధిక ఔషధ గుణాలు, పోషక విలువలు ఉన్నట్టు నిపుణుల అధ్యయనంలో తేలింది. జాఫ్రా గింజల రంగుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే కెరోటినాయిడ్లు అధికంగా వున్నాయి. ఆయుర్వేద వైద్యంలో ఈ చెట్టు బెరడును గనేరియా వ్యాధి నివారణకు, విత్తనాల గుజ్జును బంక విరేచనాలను అరికట్టేందుకు, ఆకులను పాముకాటు విషం విరుగుడుకు, పచ్చకామెర్ల వ్యాధి నివారణకు పయోగిస్తున్నారు. అలాగే జాఫ్రా ఉపయోగించడం వల్ల క్యాన్సర్ సోకే ప్రమాదం లేదని వైద్యనిపుణులు ధ్రువీకరించడంతో ప్రపంచ వ్యాప్తంగా జాఫ్రా వినియోగం పెరిగింది.

– ఆంధ్రజ్యోతి సౌజన్యంతో

■

అభూత కల్పనలను నమ్మేవారు అఘాయిత్యాలు కూడా చేస్తారు

# టమాటా పొడి ఇలా తయారుచేసుకోండి

వెజ్ లేదా నాన్ వెజ్ ఏ వంటకానికైనా టమాటా వేస్తే ఆ రుచే వేరు. ఏ వంటకైనా ప్రత్యేక రుచి తెచ్చిపెట్టే కూరగాయ. ఇది వేయకుండా ఏం వండినా సంతృప్తిగా అనిపించదు చాలామందికి.

ముఖ్యంగా భారతీయులు దాదాపు ప్రతి వంటకంలో టమాటాను అధికంగా వాడతారు. అందరూ ఎక్కువగా వాడుకునే ఈ కూరగాయ ధర ఎప్పుడూ స్థిరంగా ఉండదు. ఏడాదిలో కొన్ని సీజన్లలో అమాంతం పెరిగిపోతుంది. కిలో వందల్లోకి చేరి సామాన్యులు కొనలేని స్థాయికి వెళుతుంది. ఇందుకు విరుద్ధంగా కొన్నిసార్లు టమాటా రేటు అతి తక్కువ ధరకే లభిస్తుంది. కిలో ఐదు, పది రూపాయలకే మార్కెట్లో దొరుకుతుంది.

ఇలా చౌక ధరకు వచ్చినప్పుడు ఈ పొడి చేసుకున్నారంటే ధర పెరిగినప్పుడైనా లేదా ఇంట్లో ఏ కూరగాయలు లేని సమయాల్లో కూరలు, రసం, పప్పు, నాన్ వెజ్ ఇలా ఏ వంటకాల్లోకి అయినా వాడుకోవచ్చు. నెలల పాటు నిల్వ ఉండే టమాటా పొడిని ఇంట్లో ఎలా ప్రిపేర్ చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**టమాటా పొడి తయారీ విధానం :**

- ముందుగా తాజాగా ఉన్న టమాటాలను తీసుకోండి. మరీ పచ్చిగా ఉండకూడదు. అలాగని బాగా పండిపోయిన టమాటాలను ఎంచుకోకండి.
- మధ్యస్థంగా అంటే కాస్త దోరగా, పండినా మెత్తబడని టమాటాలను తీసుకోండి.
- టమాటాలను నీళ్లలో వేసి శుభ్రంగా కడిగిన తర్వాత తడిలేకుండా చూసుకోవాలి.
- శుభ్రమైన బట్టతో ప్రతి టమాటాను జాగ్రత్తగా తుడిచి పొడిగా ఉన్న వస్త్రంపై వేసి తేమ పోయేవరకూ ఆరనివ్వాలి.
- తడి ఆరిపోయాక టమాటాలను ముక్కలుగా తరిగి ఎండలో ఎండబెట్టాలి. రాత్రవగానే ఇంట్లోనే ఫ్యాన్ గాలికి ఉంచాలి.
- ఇలా ఈ టమాటా ముక్కలు పూర్తిగా ఒరుగుల్లా ఎండిపోయేవరకూ ఎండలో ఎండబెట్టాలి. టమాటా ముక్కను పట్టుకుని విరిచి చూస్తే మీకే అర్థమవుతుంది.



- టమాటా ముక్కలు ఎండిపోయాయని నిర్ధారణ అయ్యాక వీటిని మిక్సీ జార్‌లో వేసి మెత్తని పొడిలా అయ్యేవరకూ గ్రైండ్ చేయండి.
- మిక్సీలో ఉన్న పొడిని ఒక తేమ లేని గాలి చొరబడని గాజు సీసాలోకి తీసుకుని మూత పెట్టండి.

కొన్ని నెలలపాటు నిల్వ ఉండగలిగే ఈ టమాటా పొడిని సాధారణ టమాటాల్లాగే అన్ని రకాల వంటకాల్లో ఉపయోగించుకోవచ్చు. టమాటా ధర అధికంగా ఉన్నప్పుడు ఈ పొడి మీకెన్నో విధాలుగా పనికి వస్తుంది. ఇంకెందుకు ఆలస్యం... వెంటనే మీరు ఈ టమాటా పొడిని ఇంట్లోనే ఈజీగా ప్రిపేర్ చేసుకోండి.

■

# పాలిహౌస్‌లతో ఆ ఊళ్ళో ప్రతి రైతూ కోటీశ్వరుడే !

**క**నుచూపుమేరా పంటల తాలూకు పచ్చదనం... అక్కడే దర్పంగా వెలిసిన భవనాలూ, ప్రతి ఇంటి ముందూ ఖరీదైన కార్లూ. అదో సంపన్న గ్రామమని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదేమో! అయితే, ఏటా సాగుతో రూ.300 కోట్లు ఆర్జిస్తున్న ఈ గ్రామం ఏ కోనసీమలోనో, కేరళలోనో ఉందనుకుంటే పొరపాటు. ఎండలు మండే రాజస్థాన్ ఇసుక నేలల్లో రైతులు రాసుకున్న విజయగాథ ఈ 'గుడా కుమవాతన్' గ్రామం కథ....

యాభై డిగ్రీల వేడితో, భగ్గుమనే ఎండలతో చుక్క వర్షం కురవని ఎడారి నేలలో పచ్చిక మొలకెత్తడమే అద్భుతం అనుకుంటే... గుడా కుమవాతన్ రైతులు ఆ పచ్చదనంతో కోట్లు సంపాదిస్తూ దేశం మొత్తం తమవైపు తిరిగి చూసేలా చేస్తున్నారు. సాగు కష్టమని, పల్లెని వదిలి పట్నం బాట పట్టిన రాజస్థాన్ కుర్రకారు తిరిగి కాడి పట్టేలా చేస్తున్నారు. వ్యవసాయంలో అద్భుతాలు చేస్తున్న ఈ గ్రామం కథ ఏంటో తెలుసుకుందామని, ఈ ఏడాది ఇప్పటికే వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన 74మంది వీసీలు ఇక్కడకు వచ్చారు. అలా వచ్చిన వారికి నిజంగానే అక్కడో పెనుమార్పు కనిపించింది.

అదేంటంటే... రాజస్థాన్ రాజధాని జైపుర్‌కి 42 కి.మీ దూరంలో ఉందీ గుడా కుమవాతన్ గ్రామం. చుట్టూ సారంలేని ఇసుక నిండిన పల్లెలే ఉన్నా, ఈ గ్రామంలో మాత్రం రైతులు పిజ్జాలూ, బర్గర్లలో వాడే నాణ్యమైన తైవాన్ దోసకాయలనీ, రంగురంగుల క్యాప్సికమ్ మిర్చీలనీ, ఎర్రని టమాట పండ్లనీ, నోరూరించే పుచ్చకాయలనీ, స్ట్రాబెరీలనీ పండిస్తున్నారు. సాధారణంగా ఇలాంటి పంటలకి నీళ్లు సమృద్ధిగా ఉండాలి. మరి ఈ ఇసుక నేలలో ఇదెలా సాధ్యమవుతుందీ... అనుకున్న వారికి దొరికిన సమాధానమే పాలీహౌస్‌లు. బయటి వాతావరణంతో సంబంధం లేకుండా, పంటలకోసం ప్రత్యేకమైన వాతావరణాన్ని కల్పించే పాలీహౌస్‌లే ఇక్కడి రైతుల విజయం రహస్యం. ఐదొందల మంది రైతులున్న ఈ గ్రామంలో దాదాపు ప్రతి రైతుకీ ఒక పాలీహౌస్ ఉంది. ఖేమారామ్ చౌధరి, గంగారామ్, రామ్ నారాయణ్ వంటి రైతులకైతే ఒక్కొక్కరికీ పాతికపైనే ఉన్నాయి. వీరు ఏటా మూడుకోట్లకు పైనే లాభాలని కళ్ల చూస్తుంటే, తక్కినవారు కనీసంలో కనీసం పదిలక్షలన్నా సంపాదిస్తున్నారు. అందుకే ఈ గ్రామాన్ని 'మినీ ఇజ్రాయెల్' అని పిలుచుకుంటున్నారు. ఇజ్రాయెల్‌తో పోలికేంటీ అంటారా... టెక్నాలజీని వాడి వ్యవసాయంలో అద్భుతాలు చేస్తున్న దేశం ఇజ్రాయెల్. ఆ దేశానికీ... పెద్దగా చదువుకోని ఇక్కడి రైతులకీ ఓ సంబంధం ఉంది.

**ఇజ్రాయెల్ నేర్పిన పాఠమిది...**

పదేళ్ల క్రితం తక్కిన రాజస్థాన్ ఎడారి గ్రామాల్లానే, గుడా కుమవాతన్ కూడా పేదరికంతో అల్లాడేది. నీళ్లు లేక ఏ పంటలూ వేయలేని పరిస్థితి. ఖేమారామ్‌కి చదువుకోవాలని ఉన్నా కుటుంబ బాధ్యతలకోసం చదువు మానేసి వ్యవసాయంలోకి దిగాడు. సాగులో కొత్తగా వస్తున్న మెలకువలు తెలుసుకునేవాడు. అతనిలో ఆ ఆసక్తిని గమనించిన వ్యవసాయ అధికారులు ఓ రెండు వారాల పరిశీలన కోసం 2012లో ఇజ్రాయెల్‌కి పంపించారు.

ఖేమారామ్‌కి అక్కడి రైతులు పాలీహౌస్‌లతో చేస్తున్న ప్రయోగాలు చాలా గొప్పగా అనిపించాయి. ఎందుకంటే... తన గ్రామంలోనూ ఇజ్రాయెల్‌లోనూ ఒకేరకమైన వర్షపాతం ఉంటుంది. కానీ అక్కడి రైతులు ఏడాదికి పదిహేను లక్షలు సంపాదిస్తుంటే, భారతదేశంలో సగటు రైతు పెట్టుబడులు కూడా రాబట్టుకోలేక పోతున్నాడు. అలా ఇజ్రాయెల్‌లో నేర్చుకున్న సాగు పాఠాలని తన గ్రామంలో అమలు చేయాలని ఎన్నో ఆశలతో ఇక్కడకు వచ్చాడు. కానీ బయటివాళ్లే కాదు, ఇంట్లో వాళ్లూ 'ఏంటీ టెంట్ వేసి అందులో పంటలు వేస్తావా?... మతి ఉండే మాట్లాడుతున్నావా' అంటూ ఎగతాళి చేశారు. వ్యవసాయ అధికారులు మాత్రం అతని

**శత్రువులు వున్నారంటే నీవు గట్టివాడివే! జీవితంలో ఒక్కసారైనా నమ్మినదానికి నిలబడ్డావన్నమాట!**

# బీపీ ఉన్నవాళ్లు తప్పక తినాల్సిన 5 రకాల ఆహారాలు

రక్తపోటు ఇప్పుడు అన్ని వయసువాళ్లలో సర్వసాధారణంగా మారింది. ఇది తక్కువగా ఉన్నా ఎక్కువగా ఉన్నా ప్రమాదమే. దీన్ని అదుపులో ఉంచుకోకపోతే ప్రాణాంతకంగా మారుతుంది. ముఖ్యంగా, అధిక రక్తపోటు అనేది చాలా ప్రమాదకరమైన సమస్య. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధులకు ప్రధాన కారణం. ఇది మీ గుండెను నిశ్శబ్దంగా దెబ్బ తీస్తుంది. త్వరగా గుండెపోటు వచ్చేలా చేస్తుంది. అందుకే రక్తపోటును నియంత్రించేందుకు సహాయపడే కొన్ని రకాల ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఇవి గుండె ఆరోగ్యాన్ని కూడా సంరక్షిస్తాయి.

**అధిక రక్తపోటును నియంత్రించే 5 ఆహారాలు**

**ఆకుకూరలు:** పాలకూర, కాలే, మెంతులు, ఆవాలు వంటి వాటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. పొటాషియం శరీరంలో సోడియం ప్రభావాలను తగ్గిస్తుంది. రక్త నాళాలను సడలించడంలో సహాయపడుతుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే వీటిలో మెగ్నీషియం, నైట్రేట్లు కూడా ఉంటాయి ఇవి బీపీని తగ్గించడంలో సహాయపడతాయి.

**అరటి:** అరటిపండు అన్నిరకాల ఆదాయవర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఆహారం. దీంట్లో హై బీపీని తగ్గించే పొటాషియం మోతాదు ఎక్కువగా ఉంటుంది. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422 పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. అరటిపండ్లను క్రమం తప్పకుండా తినడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

**ఓట్స్:** ఓట్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటుంది. అందుకే రక్తపోటును తగ్గించగలదు. ఓట్స్‌లోని బీటా-గ్లూకాన్ కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే అల్పాహారంలో ఓట్స్ తినడం ఆరోగ్యకరమని అంటారు వైద్యులు.

**వెల్లుల్లి:** వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గించడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి తిన్నప్పుడు నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెరిగి రక్త నాళాలను వెడల్పు అవుతాయి. దీనితో పాటు ఇందులో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కూడా ఉండటం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది.

**పెరుగు:** పెరుగులో కాల్షియం, ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. దీనిలోని కాల్షియం రక్త నాళాలను సరళంగా మార్చి రక్తపోటును నియంత్రించేందుకు సహకరిస్తుంది. ఇక ప్రోబయోటిక్స్ శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడేందుకు దోహదం చేస్తాయి. అయితే, తక్కువ వెన్న శాతం ఉన్న పెరుగు తినడం శ్రేయస్కరం. ■

---

పట్టుదలని మెచ్చుకున్నారు. రూ.50 లక్షలు విలువ చేసే పాలీహౌస్ నిర్మాణానికి... సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించారు. మొదటి పంటగా దోస వేశాడు. తెలియని పద్ధతి కాబట్టి తొలినాళ్లలో సవాళ్లు ఎదురైనా, అధికారులతో మాట్లాడి పరిష్కరించుకున్నాడు. ఏడాది గడిచేసరికి అతని ఆదాయం పన్నెండు లక్షలు! ముందు నవ్విన వాళ్లే 'మాకూ ఆ చిట్కాలు చెప్పు'మంటూ ఖేమారామ్ సాయంతో ఈ తరహా సాగులోకి వచ్చారు. ప్రతి వాన చుక్కనూ బంగారంలా ఒడిసిపట్టారు. సోలార్ ప్యానెల్స్‌ని వాడి విద్యుత్ ఖర్చుని పూర్తిగా తగ్గించుకున్నారు. దోస, టమాట, మిర్చి, వంకాయలు వంటి కాయగూరలని పండించారు. ఐదొందల మంది రైతులున్న ఆ గ్రామంలో రెండువేలకు పైగా పాలీహౌస్‌లు వెలిశాయి. కొందరు వాటిని అద్దెకు ఇస్తూ, ఏడాదికి పదిలక్షల వరకూ సంపాదిస్తున్నారు. అంతా కలిసి ఏడాదికి సుమారు రూ.300 కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. అలా గుడా కుమవాతన్ రాజస్థాన్‌లోని ఎన్నో గ్రామాలని పాలీహౌస్ ఫార్మింగ్ బాట పట్టేలా చేసింది.

– ఈనాడు సౌజన్యంతో

# కుక్క కరిస్తే టీకా మందుతో సరిపోదు !

రేబీస్ అనేది అత్యంత ప్రమాదకరమైన వైరల్ వ్యాధి. 99 శాతం కేసుల్లో కుక్క కాటు వల్లే ఈ వ్యాధి సంక్రమిస్తుంది. కేంద్ర నాడీ వ్యవస్థపై దాడి చేసే ఈ వైరస్ కారణంగా మరణాల అవకాశం అత్యధికం.

లాన్సెట్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం, ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఏటా 5726 మంది రేబీస్ బారిన పడి మరణిస్తున్నారు. అయితే, రేబీస్‌కు టీకా చికిత్సతో సరిపెట్టొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఇది మరణానికి దారి తీస్తుందని అంటున్నారు.






టీకాతో పాటు రేబీస్ ఇమ్యూనో గ్లోబ్యులిన్ (ఆర్ఐజీ) తీసుకుంటే వైరస్ నాడీ వ్యవస్థను చేరుకో కుండా అడ్డు కోవచ్చని అంటున్నారు.

కుక్క కరవగానే వెంటనే వైద్యులను సంప్రదించాలి. కుక్కలు గీరినా, గాయం చిన్నదే అయినా నిర్లక్ష్యం వద్దని వైద్యులు చెబుతున్నారు. రేబీస్ వ్యాధి శరీరంలో వ్యాపించకుండా అడ్డుకట్ట వేసేందుకు టీకాతో పాటు ఆర్ఐజీ కూడా ఇవ్వాలని చెబుతున్నారు

రేబీస్ నిరోధక టీకాలు రెండు ఉన్నాయి. రిస్క్ ఎక్కువగా ఉండే వెటర్నరీ వైద్యులకు ఒక రకం టీకా ఇస్తారు. ఇక కుక్క కాటు బారిన పడ్డ సందర్భాల్లో బాధితులకు రెండో రకం టీకా ఇస్తుంటారు. ఇక ఆర్ఐజీలో ముందుస్తుగా సిద్ధం చేసిన యాంటీబాడీలు ఉంటాయి. ఇవి రేబీస్ వ్యాధి వ్యాపించ కుండా తక్షణం రక్షణ అందిస్తాయి. ఈ యాంటీబాడీలు శరీరంలోని రేబీస్ వైరస్‌ను అప్పటికప్పుడు నిర్వీర్యం చేస్తాయి. సీరియస్ కేసుల్లో ఆర్ఐజీ ఇవ్వడం తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా టీకా వేసుకున్న 7 నుంచి 14 రోజులకు వైరస్‌కు అడ్డుకట్ట వేసేలా రోగ నిరోధక శక్తి బలోపేతం అవుతోంది. ఈ లోపు వైరస్ కేంద్ర నాడీ వ్యవస్థకు వ్యాపించకుండా ఆర్ఐజీ అడ్డుకట్ట వేస్తుందని వైద్యులు చెబుతున్నారు.

డబ్ల్యూహెచ్ఓ ప్రోటోకాల్ ప్రకారం, కుక్క కాటు వల్ల కలిగిన గాయాన్ని ముందు సబ్బు, నీటితో కడగాలి. గాయమైన భాగాన్ని నల్లా కింద పెట్టి నీటిని ధారగా వదలాలి. కనీసం 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తరువాత ఐయోడిన్ లేదా ఆల్కహాల్ (70 శాతం) వేస్తే వైరస్ కణాల సంఖ్య తగ్గిపోతుంది. ఆ వెంటనే వైద్యులను సంప్రదించాలి.

సాధారణంగా టీకాను ఘటన రోజు, అక్కడి నుంచి మూడు, ఏడు, 14వ రోజున మొత్తం నాలుగు డోసుల్లో టీకా ఇస్తారు. ముందస్తుగా టీకా తీసుకుంటే కుక్క కరిచాక రెండు డోసుల టీకా సరిపోతుంది. ఇక ఆర్ఐజీని నేరుగా గాయం లేదా గాయం చుట్టుపక్కల ఉన్న ప్రాంతంలో ఇంజెక్ట్ చేస్తే మంచి ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కుక్క కాటుకు గురయ్యాక టీకాతో పాటు ఏడు రోజుల లోపు ఎట్టి పరిస్థితు ల్లోనూ ఆర్ఐజీ ఇచ్చి తీరాలి. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఐజీ కొరత ఉందని వైద్యులు చెబుతున్నారు.

■

వైఫల్యాన్ని ఒప్పుకోవడం కూడా సాహసమే, అయితే ఈ ఒప్పుకోలు సాఫల్యాన్ని అందుకునేదాకా ఆగదు

# జీవనోపాధుల బలోపేతం

ప్రత్యామ్నాయ పంటల సాగు పద్ధతులు...
చిన్న, సన్నకారు రైతులకు అదనపు ఆదాయ మార్గాలు

## చేపట్టే పనులు

దైరీఫాం, పౌల్ట్రీ




పందిళ్ళపై
కూరగాయల సాగు



బహుళ
పంటల సాగు







పెరట్లో కూరగాయల
పెంపకం



చిరు ధాన్యాల సాగు



చిరు ధాన్యాల ప్రాసెసింగ్

NABARD

MAHILA SADHIKARATHA
Publication Date: 01-04-2025 ; Posting Date: 05 & 06-04-2025

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2024-26

## మన పంట ... మన వంట ... మన ఆరోగ్యం సమ్మేళనం ... మరికొన్ని దృశ్యాలు



ప్రసంగిస్తున్న శ్రీ మల్లారెడ్డి, శ్రీ విజయరాం, శ్రీ ఖాదర్ వలి, శ్రీ డబ్ల్యు ఆర్ రెడ్డి, శ్రీ మోహనయ్య , శ్రీ ప్రకృతివనం ప్రసాద్ , శ్రీ జనార్దనరెడ్డి



ఏపిమాస్‌కు, నల్లమడ ఎఫ్ పి ఓకు మెమెంటోలు ... చిన్నారుల కళావిన్యాసం ... సమ్మేళనంలో పాల్గొన్న కొందరు



క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్ట్ , కోడుమూరు ఎఫ్ పి ఓ ప్రతినిధుల అవగాహన పర్యటనలు




మహిళా దినోత్సవ సంరంభం : పీలేరులో అరబిందో, ఏపిమాస్ ఆధ్వర్యంలో ... పుట్టపర్తిలో పోలీసుల ఆధ్వర్యంలో ...
నారాయణఖేడ్, గుడిబండ, చంద్రుగొండలలో ...



To ADDRESS



విప్రో పర్యవేక్షక బృందం హైదరాబాదులో పర్యటన

బట్వాడా కాకపోతే దయచేసి ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089